భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడం తోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులుచేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి గతంలో తెలంగాణప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇంకా సమస్యల వలయంలో నుంచి బయటపడలేకపోతున్నది.రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి సమస్యల పరిష్కారాలపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కమిటీని నియమించారు. కమిటీ దాదాపు రెండునెలలుగా అన్ని కోణాల్లో అన్ని వర్గాలను సంప్రదించి చర్చించి నివేదిక ఒకటి,రెండు రోజుల్లో ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధమైనట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ధరణిలో ఉన్న లోటుపాట్లను సవరించి సమస్యల పరిష్కారంవైపు అడుగులేస్తుందనే ఆశాభావంతో బాధితులు ఎదురుచూస్తున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణి పోర్టల్ కొందరు భూ యజమానులకు కొత్తకష్టాలు తెచ్చిపెట్టాయి. సంస్కరణలు, చట్టాలు ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? ఆ మేరకు వారికి నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ గతప్రభుత్వం ఈచట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో భూ యజమానులు ఆది నుంచి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు.క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్న చిన్న పొరపాట్లకు రైతులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమేకాక ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో అధికారులు చేసి పొరపాట్లకు ఆనాటి నుంచి ఇప్పటివరకు రైతులు ప్రభుత్వాల నుంచి పొందాల్సిన ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అంతేకాదు భూముల విలువలు పెరిగిపోవడంతో ధరణిలో చేతివాటం ప్రదర్శించే కొందరు దళారులు ప్రవేశించి కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నాటి పటిష్టమైన చట్టం లేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ఆరంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్‌రాష్ట్రంలో భూహక్కుల రికార్డురెగ్యులేషన్, 1358ఫస్లీ పేరుతో మరొక చట్టాన్నితెచ్చారు.ఇలా ఎన్నో మార్పులు చేర్పులుచేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు రూపొందించారు.ఇన్ని చేసినా కచ్చితమైన రికార్డు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు.అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాదిఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. భూముల విషయంలో రాజుల మధ్యకొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూకామందుల మధ్య, చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనంకూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు.నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటదన్నది నిర్వివాదం.అధికారంలో పార్టీలు మారినప్పుడు, వారి ఆలోచనా ధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతున్నారు. కానీ ఇప్పటికీ ఏ కేటగిరిలో ఎంత భూమి ఉందో? ప్రభుత్వ భూమిఎంత?అటవీ భూములు ఎంత? ఎవరి ఆధీనంలో ఉన్నాయి?స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనేచెప్పొచ్చు.ఇక పోడు భూముల సమస్య రావణ కాష్ఠంగానే రగులుతున్నది. వాటి పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నట్లు ప్రకటిస్తున్నా సమస్య ఒక కొలిక్కిరాలేదనే చెప్పొచ్చు. 1971లో కేంద్ర ప్రభుత్వం భూగరిష్ట పరిమితి తీసుకురావడంతో భూముల విషయంలో కొంతకదలిక వచ్చిందని చెప్పొచ్చు. 1973 జనవరి ఒకటిన అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం చట్టం చేసింది. కానీ ఆ చట్టాన్ని అమలు చేయడానికి రెండేళ్ల సమయం తీసుకొని 1975 జనవరి నుంచి అమలుకు శ్రీకారం చుట్టడంతో ఆ రెండేళ్ల వ్యవధిలో చాలామంది భూస్వాములకు తమభూములను సర్దుబాటు చేసుకునే అవకాశం దొరికింది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చివరకు ఎనిమిదిలక్షల ఎకరాలభూమిని సేకరించినట్లు రికార్డుల్లో నమోదుచేసుకొని అందులో ఆరులక్షలనలభైవేల ఎకరాలను భూమిని స్వాధీనంచేసుకొని ఐదులక్షల తొంభై వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో నమోదుచేశారు. అందులోఅధికశాతం కొండలు,గుట్టలు, సాగు యోగ్యంకానివే ఎక్కువగా ఉన్నాయి.సాగుయోగ్య మైన భూములు లేవనిచెప్పడం లేదు కానీ, వాటిపై ఎన్నో వివాదాలు ఉన్నాయి.ఇలా భూసంబంధమైన సమస్యలపై ఎన్నోచట్టాలు,మార్పులు చేర్పులు చేస్తూనే వచ్చారు. మొన్న గతప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ రికార్డుపరంగా బాగుందనిపించినా క్షేత్రస్థాయిలో భూయజమానులకు రకరకాల సమస్యలు తెచ్చిపెట్టాయి. నూతన ప్రభుత్వం నియమించిన కమిటీ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి ప్రతిపాదనలు చేయాలి.పాలకులు ఏ నిర్ణయం తీసుకున్నా అన్నికోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. భూముల విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లుకాల్చుకున్న పెద్దలెందరో ఉన్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్‌స్మిత్

నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

# హ్యాట్రిక్ విజయంపై మోడీ ధీమా ఏమిటి?

*బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపు కొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికా రం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్ర నాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలు పు ధీమాతో బిజెపి,అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికల ను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే.*



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ ఏ పార్టీకి విజయావకాశాలున్నాయి. ఏ పార్టీ ఎన్ని లోక్‌సభ స్థానాలను గెలువగలుగుతుంది. ఏ కూటమి అధికారంలోకి రాబోతుందనే అంశంపై దేశవ్యాప్తంగా విస్తృతమైన చర్చ జరుగుతుంది. గత రెండు దశాబ్దాల కాలంలో 2004 నుండి 2024 వరకు యూపీఏ, ఎన్‌డిఏ కూటములమధ్య అధికార మార్పిడి జరిగిన నేపథ్యంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఏపక్షం విజయం సాధించి అధికారంలోకి రాబోతుందనే విషయంపై ఆసక్తి నెలకొంది. మూడోసారి లోక్‌సభ ఎన్నికలలో విజయంపై బిజెపి ధీమాను వ్యక్తం చేస్తుంటే బిజెపి విజయాన్ని అడ్డుకోవడానికి 28 రాజకీయ పార్టీలతో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది. కానీ లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇండియా కూటమిలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బిజెపి అడుగులు విజయంవైపుకి పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. ఎన్నడూ లేనివిధంగా భారతదేశ రాజకీయాలలో విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉన్నది. లోక్‌సభ ఎన్నికలు జరగక ముందే ఫలితాలు వెలువడక ముందే మోడీ గెలిచిన హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనే ప్రచారం దేశవ్యాప్తంగా జరుగుతుందనే విషయాన్ని గమనించాలి. రాజకీయ విశ్లేషకులు మీడియా సంస్థ, ప్రీపోల్ సర్వేసంస్థలు కూడా మోడీ మూడోసారివిజయం సాధించబోతున్నారనే విషయాన్ని చెబుతుంటే మరొకవైపు రాబోయే లోక్‌సభఎన్నికలలో భారతీయ జనతాపార్టీ కూటమి 400కు పైగా లోక్‌సభ స్థానాలు గెలిచి మూడో పర్యాయం కూడా అధికారంలోకి రాబోతున్నామని మోడీ చెప్తున్నారు.గత పది సంవత్సరాలలో మేము సాధించిన విజయాలే మమ్మల్ని మరొకసారి గెలిపించబోతున్నాయి. ఇక ప్రతిపక్షాలు మరొక దశాబ్దం పాటు విపక్ష బెంచీలకే పరిమితం కావాలని మోడీ చివరి పార్లమెంటు సమవేశాలలో సభసాక్షిగా మాట్లాడారంటే గెలుపుపై భారతీయ జనతాపార్టీ ఎంత ధీమాగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన 272 లోక్‌సభ స్థానాలలో గెలవటం బిజెపికి పెద్దకష్టమేమి కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్ మధ్యప్రదేశ్,రాజస్థాన్‌లలో 160 లోక్‌సభ స్థానాలుంటే గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి 140 లోక్‌సభ స్థానాలలో గెలుపొందింది.రాబోయే ఎన్నికలలో కూడా ఈ రాష్ట్రాలలో బిజెపి తనబలాన్ని మరొకసారి నిలబెట్టుకునే అవకాశాలే కనిపిస్తున్నాయి.(గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి99 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది) కాబట్టి బిజెపి సునాయాసంగా మూడోసారి కూడా అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ప్రభుత్వ ఏర్పాటుకు కావలిసిన మెజారిటీ మాత్రమేకాదు 400కి పైగా లోక్‌సభ స్థానాలు 50 శాతానికి పైగా ఓట్లుసాధించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకోవడంతోటే మూడోసారి అధికారంలోకి వస్తున్నామనే బలమైన సంకేతాన్ని ప్రజలలోకి పంపించడంలో బిజెపి విజయం సాధించినట్లుగానే కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరించినట్లుగానే కనిపిస్తుంది. 2023లో 28 పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటైనప్పుడు భారతీయ జనతాపార్టీకి జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయం ఏర్పాటవుతుందనే ఆశలుకూటమి నేతలు కలిగించారు. ఇండియా కూటమి ఏర్పాటైన సందర్భంలో బలంగా కనిపించిన కూటమి కాంగ్రెస్‌పార్టీ వ్యవహారశైలి వలన కొత్త ఇండియా కూటమిలో చేరిన జనతాదళ్ యునైటెడ్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, ఆమ్



ఆద్మీ పార్టీలు ఇండియా కూటమితో కలిసి సమన్వయంతో పని చేయలేకపోతున్నాయి. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఉత్తరప్రదేశ్‌లో జాట్ వర్గంలో బలమైన నేత రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు జయంత్ చౌదరి కూడా బయటికి వెళ్లిపోవడం, కూటమిలో బలమైన పార్టీలైన తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాది పార్టీ, వామపక్షాలు బలంగా ఉన్న బెంగాల్, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో కూటమి బలహీనపడుతున్న ఛాయలు స్పష్టంగా కనబడుతున్నాయి. కూటమిలో పార్టీలను సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్‌పార్టీ వైఫల్యం వలనఇండియా కూటమి ఒక బలమైన ప్రత్యామ్నాయమనే నమ్మకం ప్రజలకి కల్పించలేకపోయిందనే చెప్పాలి. 13 లోక్‌సభ స్థానాలు ఉన్న పంజాబ్‌లో ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు విడివిడిగా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంటే ఎన్డీయే కూటమి నుండి బయటకు వెళ్లిపోయిన శిరోమణి అకాలీదళ్ పార్టీని ఎన్డీయే కూటమిలో తిరిగి చేర్చుకొని కలిసిపోటీ చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందంటే బిజెపి రాజకీయ వ్యూహం ఎంత బలంగా ఉందో కాంగ్రెస్ రాజకీయ వ్యూహం ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇండియా కూటమిలోని పార్టీ బయటకి వెళ్లిపోతుండటం మరికొన్ని పార్టీలు ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంలో ఇండియా కూటమి బలహీనపడుతుంటే మరొకవైపు జనతాదళ్ సెక్యూలర్ రాష్ట్రీయ లోక్‌దళ్ జనతాదళ్ యునైటెడ్, శివసేన చీలిక వర్గం, నేషనల్ లిస్టు కాంగ్రెస్‌పార్టీ చీలిక వర్గాన్ని కూటమిలో చేర్చుకొని ఎన్డీయే కూటమి బలపడుతుంటే ఎన్నికలకు యుద్ధం ప్రారంభం కాకముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరిస్తున్నట్లుగానే కనిపిస్తుంది. ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాజస్థాన్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమి తరువాత ఇండియా కూటమిలోని పార్టీలకి కాంగ్రెస్‌పై నమ్మకం సన్నగిల్లడంతో కూటమి బలహీనపడిందనే చెప్పాలి. ఇండియా కూటమి ఏ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలలోకి బలంగా తీసుకవెళ్లలేకపోవడం వలన కూటమిపై ప్రజలలో ఆదరణ పెరగలేదు నమ్మకం కలగలేదు. మణిపూర్ అల్లర్లు,రైతుల ఉద్యమాన్ని,ధరల పెరుగుదలను, నిరుద్యోగ సమస్యను,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ లాంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచడంలో కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన ఏఅవకాశాన్ని ఇండియా కూటమి ఉపయోగించుకోలేకపోవటం వలన కూటమి బలపడక పోగా మరొకవైపు ప్రభుత్వాన్ని బలహీనపరచలేకపోయింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో గెలుపు కోసం బిజెపి త్రిశూల వ్యూహాన్ని అమలు చేస్తుందనే చెప్పాలి.శతాబ్దాల కల అయిన రామ మందిర నిర్మాణం పూర్తి చేయటంతో పాటు, ప్రపంచంలోనే భారత్‌ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టే వికసిత్ భారత్ నినాదం ప్రజలలోకి తీసుకుపోవాలనేది మొదటి వ్యూహం అయితే ఇక రెండవ వ్యూహంలో భాగంగా ఇండియా కూటమిని సాధ్యమైనంతగా విచ్ఛిన్నం చేయటం. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను కూటమికి దూరంగా చేయటం. ఇండియా కూటమిలోని బలమైన పార్టీ నేతలైన లాలుప్రసాద్ యాదవ్ తేజస్వి యాదవ్ కేజ్రీవాల్,మనీష్ సిసోడియా సంజయ్ రౌత్, శరత్‌పవార్, అభిషేక్ బెనర్జీ లాంటి నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడమే కాదు కూటమిలో బలమైన నాయకులను బిజెపిలో చేర్చుకోవటం లాంటి మూడవ వ్యూహాన్ని బిజెపి అమలు చేస్తుంది.అత్యంత వెనుకబడిన వర్గాల నాయకుడైన కర్పూరి ఠాకూర్‌కి రామమందిర నిర్మాణం కోసం రథయాత్ర చేసిన లాల్ కృష్ణ అద్వానీకి, దేశాన్ని ఆకలిబారి నుండి తప్పించి ఆహార ధాన్యాల ఉత్పత్తితో స్వయం సమృద్ధికి కారకుడైన హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కి,రైతు, జాట్ నాయకుడు చౌదరి చరణ్‌సింగ్‌కి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన తెలుగుతేజం పీవీ నరసింహారావుకి భారతరత్న అవార్డు ప్రకటించడం కూడా భారతీయ జనతాపార్టీకి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కలిసివచ్చేఅంశమే.బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపుకొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికారం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్రనాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలుపు ధీమాతో బిజెపి,అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే. ●

# రైతు సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?

ఎన్.సీతారామయ్య

దేశానికి అన్నం పెట్టె రైతన్న మరోసారి దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు సిద్ధమయ్యారు. అన్నదాతలపై కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేస్తుంది. రైతుల ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేస్తుంది. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు గాను నెల రోజులపాటు దేశరాజధానిలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ప్రస్తుతం రైతులు, పోలీసుల మధ్య బీకర యుద్ధం జరుగుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో, ఢిల్లీ సరిహద్దుల్లో యేడాది పాటు ఆందోళనలుచేసిన అన్నదాతలు ఇప్పుడు తమడిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. న్యూఢిల్లీ సరిహద్దులు పచ్చని పంటలు పండించే రైతుల ఉగ్రపద ఘట్టనలతో ఎర్రబారుతున్నాయి.పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌ల నుంచి పాతిక వేలమంది రైతులు అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ఐదువేల ట్రాక్టర్లతో ఆరునెలలు సరిపడా నిత్యావసర సరుకులు, ఇంధనం, ఇతరత్ర వస్తువులు పట్టుకుని దేశ రాజధానిని ముట్టడికి వచ్చారు. వారిని అడ్డుకోవడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ రాజధాని ఢిల్లీలో యుద్ధ వాతావరణం కనిపిస్తుంది. రైతుల ఢిల్లీ ముట్టడి ఎంత బీషణంగాఉంటుందో 2020 నవంబర్ నుంచి 2021 నవంబర్ వరకు దాని సరిహద్దుల్లో సాగిన చరిత్రాత్మక ఆందోళనను గుర్తుకు తెచ్చుకొంటే తెలుస్తుంది. అప్పుడది ఢిల్లీకి సమాంతరంగా వెలిసిన ఉద్యమ నగరం అయింది. రైతులు తమ ట్రాక్టర్ల కిందే కాపురాలు పెట్టేశారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పంట మీది, పంట భూమి మీది, రైతు ఆనవాళ్లు పూర్తిగా చెరిపివేసి వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తుల పాదాక్రాంతం చేయడానికి, తగిన చర్చ పెట్టకుండానే తెచ్చిన షుగర్ కోటెడ్ బిళ్ల



ల్లాంటి మూడు ముష్కర చట్టాలను అంతం చేసేవరకు ఆ ఉద్యమం ఆగలేదు.ఆ ఉద్యమంలో 700మంది రైతులు మరణించారు. అనేకమంది అన్న దాతలను అరెస్టు చేశారు.2020 జనవరి 26రిపబ్లిక్ డే నాడు ఆందోళనకారుల్లో ఒక బృందం దారితప్పి ఎర్రకోట బురుజులకు చేరుకొన్న ఘట్టం సంచలనం సృష్టించింది. చిట్టచివరకు ఆ మూడుచట్టాలను ఉపసంహరిస్తున్నట్టు ప్రధాని మోడీ ప్రకటించక తప్పలేదు. ఆ సమయంలో ఆయన జాతికి క్షమాపణలు కూడా చెప్పుకొన్నారు. ఆ తర్వాత పార్లమెంట్‌లోనే ఆ మూడు చట్టాలకు ముగింపు పలికారు. అదే సమయంలో రైతులకు జరుగుతున్న ఇతర అన్యాయాలను తొలగించే విషయంలో చర్చల్లో వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదు. కనీస మద్దతు ధరల విధానానికి ప్రత్యేక చట్టం తీసుకురావడం అందులో ఒకటి. ఇంకా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు వంటివి ఉన్నాయి. రైతులు అంత మహోద్యమం జరిపినా వారి దయనీయస్థితి ఇప్పటికీ మారలేదు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి మాదిరిగానే కొనసాగుతున్నది.రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామన్న వాగ్దానం ఎటుబోయిందో ఎవరికీ తెలియదు. ఉద్యమ సమయంలో రైతు ప్రతినిధులతో జరిపినచర్చల్లో ప్రభుత్వం ఆడినకపట నాటకం అంతా ఇంతా కాదు. తమ అపరిష్కృత సమస్యల విషయంలో, ప్రభుత్వానికి రైతులు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోవడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగాగల సుమారు 200రైతుసంఘాలసంఘటిత శక్తితో ఢిల్లీకివచ్చారు. ఢిల్లీ అంతటా 144సెక్షన్ పెట్టారు. అప్పటి మాదిరిగానే ఢిల్లీలో బారికేడ్లు కఠిన ఆంక్షలు పెట్టారు. చర్చలు జరుపుతూనే అణచివేత చర్యలు తప్పవనే ప్రభుత్వం రైతులను హెచ్చరిస్తూఉండడం పరిష్కారానికి ఆస్కారం కలిగించేటట్టులేదు. రైతుల మహోద్యమాలు పదేపదే చోటు చేసుకొంటేగాని వారు మరింత సమైక్యతతో దేశ మంతటా ఒక పెనుశక్తిగా మారితేగాని వారిపై దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడి సాధిస్తున్న దోపిడీ అంతం కాదు. ●

# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచే చర్యలు అవసరం

అనిల్ మేర్జ

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న విద్యార్థుల బలవన్మరణాలు విద్యార్థి వర్గాలను, పౌర సమాజాన్ని తీవ్రమైన ఆందోళనలకు గురి చేస్తున్నది. ఒకనాడు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోనే అధికంగా జరిగిన ఇటువంటి తరహా ఘటనలు నేడు నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వపాఠశాలలు, గురుకులాలకు సైతం విస్తరించాయి. ఇటీవల సూర్యాపేట జిల్లాలోని గురుకులపాఠశాలలో వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. అంతకుముందు భువనగిరి జిల్లాలోని గురుకులంలో ఒకే గదిలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం, కామారెడ్డి జిల్లాలోని గురుకులంలో ఒక విద్యార్థి, మహబూబ్‌నగర్ గురుకులంలో మరొక విద్యార్థి, హైదరాబాద్‌లో ప్రైవేట్ కళాశాలలో ఒత్తిడి తట్టుకోలేక ఇద్దరు ఇంటర్మీడియేట్ విద్యార్థులు, వరంగల్ ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిని, గత సంవత్సరం ఇంటర్ ఫలితాల వెల్లడి తర్వాత ఎనిమిది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం వంటి ఘటనలు చూస్తుంటే విద్యార్థులుఎంతటి మానసిక సంఘర్షణలకు లోనవుతున్నారు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. జాతీయ నేర నమోదు విభాగం 2023లో వెల్లడించిన గణాంకాల ప్రకారం ఒక్క 2022 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా 10 వేయిలకు పైగా 18 సంవత్సరాలలోపు చిన్నారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2022లో జరిగిన ఆత్మహత్యల్లో దాదాపు ఎనిమిది శాతం విద్యార్థులవే. పైగా ఇందులో దాదాపు 24శాతం మంది విద్యార్థులు 9-10వ తరగతిలోపు చదువుతున్న చిన్నారులే. ఈ గణాంకాలు దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎంతటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నారో తెలియపరుస్తున్నవి. ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అంశాలలో విద్యార్థి ఆత్మహత్యలు సైతం ఒకటి. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కౌన్సిలర్ల నియామకానికి సంబంధించిన అంశం మరొకసారి తెరమీదకు వచ్చింది. విద్యార్థుల్లో ఆత్మహత్యలకు గల ప్రధాన కారణం ఒత్తిడిని జయించలేకపోవడం అని అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ప్రస్తుతం విద్యాబోధన విద్యార్థి కేంద్రంగా జరగడం లేదనేది నిర్వివాదాంశం. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తమ మార్కెట్‌ను మరింతగా విస్తరించుకోవడం కోసం మార్కులు, ర్యాంకులే



ధ్యేయంగా విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతున్నాయి. తమ పిల్లలు మెరుగైన ఉద్యోగాల్లో స్థిరపడాలనే కోరికతో తల్లిదండ్రులు సైతం అందుకు సహకరిస్తున్నారు. కానీ విద్యార్థులు పడుతున్న మనోవేదనను ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారు. మెరుగైన ఫలితాలు రాకపోతే ఏమంటారో అని కొందరు, తల్లిదండ్రులు తమపై పెంచుకున్న ఆశలను నెరవేర్చలేకపోతున్నాం అని మరి కొందరు ఆత్మన్యూనత భావానికి లోనవుతున్నారు. విద్యార్థుల్లో మానసిక సంఘర్షణలను తొలగించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి విద్యాసంస్థలు తీసుకుంటున్న చర్యలు శూన్యంగానే కనబడుతున్నాయి. చాలా వరకు విద్యాసంస్థల్లో తాత్కాలికంగా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నారే తప్ప స్థిరమైన ప్రణాళికలపై దృష్టి సారించడం లేదు. మారుతున్న పరిస్థితిలో ఉపాధిఅవకాశాలకు సంబంధించిన అంశాలను మాత్రమే పాఠ్యప్రణాళికల్లో చేరుస్తూ సామాజిక అంశాలు, మానవీయ విలువలు, జీవన నైపుణ్యాలు వంటి నిజజీవితానికి సంబంధించిన అంశాలను పూర్తిగా విస్మరిస్తున్నారు.దీంతో సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియక, భావోద్వేగాలకు లోనవుతూ అర్థాంతరంగా అసువులు బాస్తున్నారు. పిల్లల్లో మానసికోల్లాసాన్ని పెంపొందించినప్పటికీ క్రీడలు చాలా విద్యాలయాల్లో కనుమరుగైనాయి. తరగతులను బట్టి స్కూల్ బ్యాగుల బరువుపై స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునేవారే కరవైనారు.విద్యార్థుల వరుస ఆత్మహత్యల తర్వాత ప్రస్తుతం విద్యాలయాల్లో కౌన్సిలర్ల నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన డిమాండ్ కాదు. గతంలో అనేక సంవత్సరాలుగా ఈ నియామకాలపై డిమాండ్ ఉన్నప్పటికీ ఎందుకో ప్రభుత్వాలు పెద్దగా ఆ దిశగా ఆసక్తి చూపలేదు. నిజానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక స్థితిగతులపై నిత్యంపర్యవేక్షణ అవసరం.అప్పుడే విద్యార్థుల సమస్యలను ప్రాథమికస్థాయిలోనే గుర్తించి పరిష్కార మార్గాలను చూపగలుగుతాం.విద్యార్థుల్లో మనోధైర్యాన్ని పెంపొందించడంలో, మెరుగైన ఫలితాలను సాధించేలా వారిని ప్రేరేపించడంలో కౌన్సిలర్లు ప్రధానమైన భూమిక పోషిస్తారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులే కేంద్రంగా విద్యాబోధన జరిగేలా విధానాలను రూపొందించి అమలుపరచాలి.జీవన నైపుణ్యాలు, మానవీయ విలువలతో కూడిన అంశాలను పాఠ్యాం శాలలో చేర్చి ప్రాథమిక దశనుండే స్వతహాగా తమ సమ స్యలను తామే పరిష్కరించుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేసినప్పుడే విద్యార్థుల సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుంది. ●

# ప్రజావాక్కు



## సుప్రీం తీర్పుతో ప్రజాస్వామ్యానికి గెలుపు

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అక్రమాన్ని నిలువరించి, నిజమైన విజేతకు పట్టం కడుతూ సుప్రీం వెలువరించినతీర్పుఅభినందనీయం.ప్రజాస్వామ్యస్ఫూర్తికి ఆలంబన. జనవరి 30న జరిగిన ఆ ఎన్నికలో రిటర్నింగ్ అధికారి బహిరంగంగా,నిర్లజ్జగా నిబంధనల్నితోసిపుచ్చి, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌లకు చెందిన ఎనిమిది ఓట్లని ఉద్దేశ్యపూర్వకంగా చెల్లనివిగా ప్రకటించి అసలువిజేతను వెనక్కినెట్టాడు.పరాజిత బిజెపిఅభ్యర్థిని మేయర్‌గా ప్రకటించాడు. పట్టపగలు, వీడియోల సాక్షిగా బయటపడ్డ ఆ అన్యాయపు ఎన్నికను బిజెపిఏ శషబిషలు లేకుండా తన ఖాతాలో వేసుకుంది.ఇప్పుడు సుప్రీంకోర్టు 142ఆర్టికల్ ద్వారా తనకున్న అధికారాన్ని వినియోగించి ఆ ఎన్నిక చెల్లనేరదని చెప్పడమే కాకుండా రిటర్నింగ్ అధికారి రద్దు చేసిన ఓట్లను లెక్కలోకి తీసుకుని అసలు విజేతగా మేయర్‌గా ప్రకటించింది. తప్పు చేసిన అధికారిపై కన్నెర్ర చేసింది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## నీటి ఎద్దడి

ఈ యేడాది సరిగా వర్షాలు పడకపోవడం, ఫిబ్రవరి నెల నుండే ఎండలు దంచికొడుతుండడంతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడుతుంది. దాదాపు చాలా బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో నీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుంది. మున్సిపల్ పట్టణాల్లో రోజు విడిచి రోజు నల్లా నీరువస్తున్నప్పటికీ ఏమాత్రం సరిపోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో వేసవి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో నీటి సమస్య తీవ్రం అయ్యే అవకాశం ఉంది. వేసవి పూర్తయ్యేవరకు రోజు నల్లాలు ఇచ్చి నీటి సమస్యను పరిష్కరించాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## బిటి రోడ్లు వేయాలి

జోగులాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. కాబట్టి ప్రజా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని,ఈరోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి.

-అరుణసాగర్, జోగులాంబ, గద్వాలజిల్లా

## జాతర కమర్షియల్ అయిందా?

దాదాపు కోటి మందికిపైగా హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పూర్తిగా కమర్షియల్ అయిందని పలువురు తమ సోషల్ మీడియా వేదికల్లో అభిప్రాయపడుతున్నారు. 2020 సంవత్సరం కన్నా ముందు కూడా 50 లలోపు భక్తులు హాజరయ్యే మేడారం జాతరకు 2020 నుండి ఈ భక్తుల సంఖ్య కోటికి చేరింది. దీనికి కారణం సమ్మక్క సారలమ్మలపై ఉన్న అపార నమ్మకం, విశ్వాసం, కోరిన కోరికలను తీర్చే తల్లులుగా ప్రచారం అయింది. ప్రధానంగా కోటికిపైగా భక్తులు వచ్చే ఇక్కడికి వేలసంఖ్యలో బాటరీఆఫ్ టాప్స్, మరుగుదొడ్లు, వైద్యశిబిరాలను ప్రభుత్వంకల్పించాల్సి ఉంటుంది.కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, మేడారంలో చిన్నచిన్న భూములను షాపింగ్ కాంపెల్స్‌గా మార్చి వాటిని వేలం వేస్తారు.

-కె.వెంకట రమణా, హైదరాబాద్

## ఆర్థిక వ్యవస్థ బలోపేతం

బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని సామాజిక ఆర్థిక కోణంలో చూడవలసిఉంది.ఎందుకంటే మహిళలు బస్సెక్కి కాలేజీలకో, ఉద్యోగానికో లేదా కూలి పనులకు వెళతారు. కరోనా సృష్టించిన విలయతాండవం తరువాత ఉపాధి కూలీలు మరింత విస్తృతం అయ్యారు. ఇది ఒకందుకు మంచిదే. మహాలక్ష్మిపథకంవల్ల మహిళల అక్షరాస్యతపెరగడంతోపాటు శ్రామిక శక్తిలోవారి వాటా పెరుగుతుంది. లేబర్ సర్వే రిపోర్ట్ ప్రకారం శ్రామికశక్తిలో మహిళావాటా 17శాతం మాత్రమే. అదే ప్రభుత్వ లెక్కలప్రకారం20శాతం. అది ఈ పథకంవల్ల ఇంకో 10 నుండి 15 శాతం పెరిగినా ఈ పథకం విజయవంతం అవుతుంది. ఆర్థిక శాస్త్ర పరిభాషలో వినియోగం పెంచడం మీదనే ఆర్థిక వ్యవస్థ గొప్పతనం ఆధారపడి ఉంటుంది. అయితే ఈ పథకం వల్ల వినియోగస్థాయి డిమాండ్ ఉత్పత్తి కూడా పెరిగి ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం ఉంది.

-అవినాష్, జనగామ

## ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయాలి

హోమియో, ఆయుర్వేద వైద్యం నిర్లక్ష్యానికి గురవుతోంది. చాలా మంది డబ్బులు లేక హోమియో, ఆయుర్వేద వైద్యం వైపు వెళ్లడం లేదు. విశాఖ కెజిహెచ్‌లో ఇవి ఉన్నా నామ మాత్రంగా ఆయుర్వేదం దగ్గరకు వెళ్లితే చూడడం లేదు. ఆయుర్వేద వైద్యం చాలా ఖరీదైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆయుర్వేదం, హోమియో ఆస్పత్రులు ప్రారంభించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సార్వత్రిక సమరానికి 26 లక్షల సిరా సీసాలు ఆర్డర్



## 60 యేళ్లుగా ఒకే సంస్థకు బాధ్యతలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలో సార్వత్రిక సమరానికి సమయం దగ్గరపడుతోంది. మరో రెండు మూడు వారాల్లో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు మొదలు పెట్టింది. పోలింగ్ రోజు ఓటర్ల ఎడమచేతి చూపుడు వేలికి పెట్టే సిరా కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చింది. ఈ సిరాను కర్ణాటక ప్రభుత్వం రంగ సంస్థ మైసూరు పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ తయారుచేస్తోంది. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం మొత్తం 26 లక్షలకుపైగా ఇంకు సీసాలను తయారు చేసే బాధ్యత మైసూరు పెయింట్స్ తీసుకుంది. దేశంలో 1962 నుంచి ఎన్నికల కమిషన్ కోసం సిరాను ఇదే సరఫరా చేయడం విశేషం. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నాడనటానికి రుజువుగా ఎడమచేతి చూపుడు వేలుపై సిరా వేస్తారు. ఇసి ఆర్డర్ గురించి మైసూరు పెయింట్స్ ఎండి మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ మొత్తం 26.5 లక్షల సిరా సీసాలు ఇసి ఆర్డర్ చేసిందని, ఇప్పటివరకు వాటిలో 60 శాతం రాష్ట్రాలకు పంపామని తెలిపారు. దాదాపు 24 రాష్ట్రాలకు వీటిని అందచేశామని, మిగతా ఆర్డర్ ప్రక్రియ మార్చి 20 నాటికి పూర్తవుతుందని వివరించారు. ఏప్రిల్, మే నెలలో జరగనున్న సాధారణ ఎన్నికల కోసం 12 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సిరాను ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్‌కు చెందిన నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ అభివృద్ధి చేసింది. సాధారణంగా చర్మంపై సిరాను పూసినప్పుడు మూడు రోజులు వరకు చెరిగిపోదు, కానీ వేలిగోరుపై కొన్నివారాల పాటు ఉంటుంది. కరోనా సమయంలో ఎన్నికలేతర ప్రయోజనా కోసం ఉపయోగానికి ఇసి అనుమతించింది. కొవిడ్ మహమ్మారిని నియంత్రణ చర్యల్లో భాగంగా క్వారంటైన్‌లో ఉన్న వారిని గుర్తించడానికి కొన్ని రాష్ట్రాలు ఈ సిరాను వినియోగించాయి.

10 ఎంఎల్ వయల్ దాదాపు 700 మందికి ఉపయోగించవచ్చు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సుమారు 1,200 మంది వరకూ ఉంటారు. గతంలో సిరాను గాజు సీసాల్లో సరఫరా చేసేవారు, ప్రస్తుతం ప్లాస్టిక్ బాటిళ్ల వాడుతున్నారు. లక్షద్వీప్‌లో కనిష్టంగా 57,500 మంది ఉన్నారు. దీంతో అత్యధిక ఆర్డర్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వగా అత్యల్పంగా లక్షద్వీప్ నుంచి వచ్చినట్లు ఇర్ఫాన్ తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఓటరు ఎడమచూపుడు వేలు లేనటయితే ఎడమ చేతిపై ఉన్న ఇతర వేలిపై సిరా వేయాలి. వేళ్లు లేనప్పుడు కుడిచేయి అంత్యభాగాలపై వేయాలి.

ఎన్నికల్లో దొంగ ఓట్లు నిలువరించడానికి సిఎస్ఐఆర్ సాధించిన తొలి విజయాలలో ఇది ఒకటి. చెరిగిపోని సిరాను రూపొందించడంపై 1950లలో రసాయన శాస్త్రవేత్తలు పరిశోధనలు ప్రారంభించారు. తర్వాత నేషనల్ రిసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పేటెంట్ పొందారు. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేషియా, నేపాల్, దక్షిణాఫ్రికా, మాల్దీవులతో సహా 25 కంటే ఎక్కువ దేశాలకు ఈ సిరా ఎగుమతి అవుతోంది. అయినప్పటికీ వివిధదేశాలు సిరావాడకంలో వేర్వేరు మోడల్స్‌ను అనుసరిస్తాయి. కస్టమర్ స్పెసిఫికేషన్‌ల ప్రకారం కంపెనీ సిరాను సరఫరా చేస్తుంది.



# యువరైతు మృతిపై హత్యకేసు నమోదుచేయాలి

## పాటియాలాలో రైతు సంఘాల నేతల డిమాండ్

**పాటియాలా, ఫిబ్రవరి 22:** రైతు ఆందోళనల్లో చనిపోయిన రైతు సుభకరణ్‌సింగ్ మృతికి ప్రభుత్వమే బాధ్యతవహించాలని, వెంటనే భటిండా రైతు మృతికి కారకులైనవారిని అరెస్టుచేయాలని, హత్యకేసును నమోదుచేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. హర్యానా పోలీసులు సింగ్రూర్‌జింద్ సరిహద్దులో చేసిన అతిచేష్టల్లో యువరైతు చనిపోయాడని వారుఆరోపించారు. రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్, సర్వన్‌సింగ్ పాంధేర్‌లు అదనపు డిజి, ఇతర పోలీస్ అధికారులను కలిసి హత్యకేసు నమోదుచేయడంతో పాటు కారకులైనవారిని వెంటనే అరెస్టులు చేయాలని డిమాండ్‌చేసారు. పంజాబ్‌ప్రభుత్వం వెంటనే హర్యాని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, 25నుంచి 30కిపైగా ట్రాక్టర్ ట్రాలీలను ధ్వంసంచేసారని వారు ఆరోపించారు. హర్యానా సరిహద్దుల్లోకి వచ్చినవెంటనే వీటిని కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ ఉత్తర్వులతో ధ్వంసంచేసారని అన్నారు. ఒక రైతు చనిపోగా 12 మంది హర్యానా పోలీసులు కూడా తీవ్ర గాయాలపాలయ్యారు. ఖానౌరి సరిహద్దు ప్రాతంలో ఈసంఘటన చోటుచేసుకుంది. పాటియాలాలో పాంధేర్ మాట్లాడుతూ హర్యానా సెక్యూరిటీ సిబ్బంది పంజాబ్ సరిహద్దుల్లోపికి ప్రవేశించి మరీ రైతులపై విరుచుకుపడ్డారని, అందువల్లనే మా యువరైతు చనిపోయారన్నారు. ఐపిసి 302 కింద హత్యకేసు నమోదుచేయాలని రైతునేతలు డిమాండ్‌చేసారు. పోలీసు దాష్టీకానికి బలయిపోయిన యువరైతు సుభకరణ్‌సింగ్‌కు అమరవీరుని హోదా ఇవ్వాలని వారుపంజాబ్‌ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. రైతు కుటుంబాలన్నీకూడా తమ ఇళ్లపై నల్లజెండాలు ఎగురవేయాలని, రైతు మృతికి సంతాపం తెలుపుతూ హర్యానా వైఖరికి నిరసన తెలపాలని వారు కోరారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ రైతు మరణానికి కారకులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేసారు. పోస్టుమార్టం నివేదిక తర్వాతకేసునమోదుచేస్తారని రైతునేతలకు హామీ ఇచ్చారు. ఎడిజిపి ఇంటెలిజెన్స్ జస్కరన్‌సింగ్, భటిండా జిల్లా పోలీస్ చీఫ్ హర్మాన్‌బీర్‌సింగ్ గిల్‌లు రైతు నేత దల్లేవాల్‌ను పాటియాలలో కలిసి చర్చలుజరిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుచేయాలని, రైతులకు పింఛన్లు, రైతు కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు పెంచవద్దని, 2021 లఖింపూర్‌ఖేరి హింసాకాండలో బాధితులకు న్యాయంచేయాలని, అన్ని పోలీస్ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్‌చేసారు. గత ఆందోళనల్లో మృతిచెందిన రైతు కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలనివారు డిమాండ్ చేసారు.



## నౌక ఢీకొని భారీ వంతెన రెండు ముక్కలు

**చైనా, ఫిబ్రవరి 22:** చైనాలో వంతెనను భారీ రవాణా నౌక ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. గ్వాంగ్జూ నగరంలోని పెరల్ నదిపై ఈ ప్రమాదం చోటు చేసుకొంది. గురువారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఈ నౌక ఫోష్మన్ నుంచి గ్వాంగ్జూ వైపు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో మార్గమధ్యలో ఉన్న లిజింగ్షా వంతెనను బలంగా ఢీకొంది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ నౌకలో ఎటువంటి లోడు లేదని వెల్లడయింది. ఆ సమయంలో వంతెనపై ట్రాఫిక్ తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. ఈ ఘటనలో ఒక బస్సుతో సహా ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురి ఆచూకీ గల్లంతైంది. ప్రమాదం అనంతరం ఈ నౌక వంతెన మధ్యే చిక్కుకుపోయింది. నదిలో పడిపోయిన బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. దీనికి కారణమైన నౌక కెప్టెన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్వాంగ్జూ నగరం నుంచి ఆరుగురు డ్రైవర్లతో కూడిన అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకొన్నాయి. గాలింపు పూర్తయ్యాకే బాధితుల సంఖ్య తేలనుందని అధికారులు చెబుతున్నారు. పెరల్ నది పరీవాహక ప్రాంతం చైనాలోని రద్దీగా ఉండే జలమార్గాల్లో ఒకటి. ఈ ఘటన జరిగిన నౌకాశ్రయం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రదేశం. వాస్తవానికి ఈ వంతెనను నౌకలు ఢీకొనే ముప్పు ఉండడంతో నిర్మాణంలో మార్పులు చేయాలని గతంలోనే నిర్ణయించారు. కానీ ఆ ప్రతిపాదన ముందుకు జరగలేదు.

# కాంగ్రెస్ ఆప్‌లమధ్య కొలిక్కివచ్చిన సీట్ల సర్దుబాటు

## గోవా, గుజరాత్, హర్యానా, పంజాబ్‌లపైనా కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకుగాను ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్ పార్టీలమధ్య సీట్ల ఒప్పందం కుదిరింది. ఢిల్లీ, గుజరాత్, గోవా, ఛండీఘర్‌ప్రాంతాలతోపాటు హర్యానాలో కూడా లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటును ఖరారుచేసుకుంటున్నది. గత ఏడాది ఆవిర్భవించిన ఇండియా కూటమితో చివరకు ఆప్ సర్దుబాట్లకు దిగింది. అయితే మరికొన్ని వివరాలు అందాల్సి ఉందని, బిజెపి మూడోసారి అధికారంలోకి రాకుండా ఉండాలంటే మరిన్ని పొత్తులు అవసరమని కూడా ఈరెండుపార్టీలు భావిస్తున్నాయి. అంతకుముందు ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ పార్టీల సర్దుబాట్లు పూర్తి అయ్యాయి. అరవింద్ కేజ్రీవాల్ పార్టీ నాలుగుస్థానాల్లోను కాంగ్రెస్ మూడు స్థానాల్లోను పోటీచేసేందుకు నిర్ణయించాయి. ఇక ఛండీఘర్, మరో మూడు రాష్ట్రాలకు సంబంధించి ఒప్పందాలు జరగాల్సి ఉంది. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఆప్ రెండుస్థానాల్లో పోటీచేస్తుంది. భారుచ్, భావ్‌నగర్ స్థానాలను కోరుతోంది. బిజెపిలోని మన్సుక్‌భాయ్ వాసావా, భారతి సియాల్‌లు ఇక్కడ ఉన్నారు. పార్టీ ఇప్పటికే ఈ రెండుస్థానాలకు చైతర్ వైసావా, ఉమేష్‌భాయ్ మక్వానాలను ప్రకటించింది. అయితే గత లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ ఇక్కడినుంచి అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదు. అయితే ఇపుడు పరిస్థితి మరికొంత మెరుగుపడింది. 2022లో సూరత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిపోటీ ఇవ్వడంతోపాటు ఐదు సీట్లలో అసెంబ్లీ ఎన్నికల్లోకూడా తనప్రతాపం చూపించింది. కాంగ్రెస్ పార్టీ పరంగాచూస్తే 2017, 2022 స్థానాల్లో 60 అసెంబ్లీస్థానాలు నష్టపోగా 2009 నుంచి ఇప్పటివరకూ కనీసం ఒక్క లోక్‌సభస్థానం కూడా గెలవలేకపోయింది. ఒకప్పుడు 26 స్థానాల్లో 11 సీట్లను గెలిచిన పార్టీ ఇపుడు సత్తాలేకుండా పోయింది. 2014, 2019 రెండు పర్యాయాలు కూడా బిజెపి క్లీన్‌స్వీప్ చేసింది. ఇక ఛండీఘర్ పరంగాచూస్తే కాంగ్రెస్ పార్టీ ఛండీఘర్ ఒక్కస్థానంలోనే పోటీచేస్తుంది. ఇపుడు ఈస్థానం బిజెపిచేతిలో ఉంది. 2014నుంచి ఈ స్థానంలో కిరణ్‌ఖేర్ కొనసాగుతున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీచేసిన పవన్‌కుమార్ బన్సాల్ గెలవలేకపోయారు.

హర్యానాలో కూడా ఆప్ ఒకస్థానంలో పోటీచేయాలని నిర్ణయించింది. గుజరాత్ తరహాలోనే బిజెపి హర్యానాలోకూడా గట్టి పట్టుతో ఉంది. మొత్తం 10స్థానాలను గెలుచుకుంది. 60శాతం ఓట్లు కూడాసాధించింది. కాంగ్రెస్ పార్టీ 29శాతం కంటే తక్కువ ఓట్లనే రాబట్టుకోగలిగింది. గత ఎన్నికల్లో ఆప్ పోటీచేయలేదు. రాష్ట్ర అసెంబ్లీకి కూడా గతంలో పోటీచేయలేదు. దీనివల్లనే బిజెపి 90స్థానాల్లో 40వరకూ గెలుచుకుంటే కాంగ్రెస్ 31 స్థానాల్లో గెలిచింది. ఇక గోవా పరంగాచూస్తే ఆప్ అంతకుముందే వెంజీ విగాస్ దక్షిణగోవానుంచి పోటీచేస్తారని ప్రకటించింది. ఇపుడు బెనౌలిమ్ ఎమ్మెల్యేను ఉపసంహరించి కాంగ్రెస్ పార్టీకి కేటాయిస్తోంది. 2019లో ఈస్థానంనుంచి ఫ్రాన్సిస్కో సర్దిన్హా గెలిచారు. ఉత్తరగోవా స్థానంలో ఎవరు పోటీచేస్తారన్నది తేలాల్సి ఉంది. పంజాబ్‌లో మాత్రం మొత్తం 13స్థానాల్లో పోటీచేస్తామని ప్రకటించింది.

# 'లఖ్‌పతి దీదీలు' దేశంలోనే అగ్రగామిగా ఎపి



## తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** గ్రామీణ ప్రాంత మహిళల స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం లఖ్‌పతి దీదీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. గ్రామాల్లోని డ్వాక్రా మహిళలకు ఏడాదికి కనీసం లక్షరూపాయల స్థిరమైన ఆదాయాన్ని కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం దేశంలో లఖ్‌పతి దీదీలు సంఖ్య కోటి దాటింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వద్ద అందుబాటులో ఉన్న డేటా ప్రకారం 13.65 లక్షల మంది మహిళలతో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. ఈ జాబితాలో అట్టడుగున లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు 242, గోవా 206 మంది ఉన్నారు. గతేడాది ప్రధాని మోడీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో గ్రామాల్లో 2 కోట్ల మంది మహిళలను లఖపతి దీదీలు చేయాలన్నదే తన కల అని ప్రకటించారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రభుత్వం లక్ష్యాన్ని 3 కోట్లకు పెంచారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద అమలు చేస్తున్న పథకం లక్ష్యాన్ని మూడేళ్లలో చేరుకోవాలని నిర్దేశించారు. గ్రామీణ మహిళలకు శిక్షణ, ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్సింగ్, బ్యాంక్, క్రెడిట్ లింకేజీలతో సహాయం చేస్తుంది. తద్వారా వారు వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో సంవత్సరానికి రూ.1లక్ష స్థిరమైన వార్షిక ఆదాయాన్ని పొందుతారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ 10 కోట్లకు పైగా కుటుంబాలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి మహిళల సారథ్యంలోని అభివృద్ధి అనే ప్రభుత్వం దార్శనికతను నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డేటా ప్రకారం అతిపెద్ద రాష్ట్రమైన యుపిలో 6.68 లక్షలు, గుజరాత్‌లో 4.94 లక్షలు, తమిళనాడు 2.64 లక్షలు, కేరళలో 2.31 లక్షలు ఉండటం గమనార్హం. ఎపి, బీహార్, బెంగాల్ తర్వాత మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నిలిచాయి. రాజస్థాన్ 2.02 లక్షలు మంది లఖ్‌పతి దీదీలు ఉన్నారు. ఆసక్తికరంగా లడఖ్ వంటి చిన్న కేంద్రపాలిత ప్రాంతంలో 51,723 లక్షపతి దీదీలు ఉండగా, జమ్మూ కశ్మీర్‌లో 29,070 మంది మహిళలు ఉండటం గమనార్హం. ఈశాన్యప్రాంతంలో అసోం 4.65 లక్షల మంది మహిళలతో ముందంజలో ఉండగా మేఘాలయ, మిజోరం, మణిపూర్, నాగాలాండ్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాల నిరర్ధక ఆస్తులు గణనీయంగా క్షీణించడానికి హ్యాండ్ హోల్డింగ్ చర్యలు కారణమని కేంద్రం పేర్కొంది. కిందిస్థాయి నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులతో అనుసంధానంలో బిజినెస్ కరస్పాండెంట్ సఖిస్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. వీరు ప్రస్తుతం డ్వాక్రా మహిళలకు బ్యాంకింగ్ లావాదేవీల్లో సహాయం చేస్తున్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు వైద్య విద్యార్థులు మృతి

**చెన్నై, ఫిబ్రవరి 22:** తమిళనాడులో గురువారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరువణ్ణామలై సమీపంలో ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వైద్య విద్యార్థులు తిరువణ్ణామలై నుంచి తిండివనానికి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వస్తోన్న కారు, చిన్న కంగేయనూరు వద్ద అనూహ్యంగా ముందున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. అనంతరం కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వైద్య విద్యార్థులను విల్లుపురం జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. వీరు తిండివనం మెడికల్ కాలేజీలో మెడిసిన్ చేస్తున్నట్లు ధ్రువీకరించారు.

స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన బాధితులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ప్రయత్నాం చేశారు. అయితే అప్పటికే వారంతా చనిపోయారు. నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకని పోస్టుమార్టం నిమిత్తం తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. తెల్లవారుజామున 3 గంటలకు జరిగిన ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో తీవ్ర అలజడి రేగింది. ప్రమాదంగురించి విద్యార్థుల కుటుంబాలకు పోలీసులు సమాచారం అందించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# పుతిన్ వంటి అధ్యక్షులతో అణుయుద్ధ ముప్వ

## అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రవ్యాఖ్య

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి నోరు జారారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను అసభ్య పదజాలంతో దూషించారు. ఆయన వల్ల అణుయుద్ధం రూపంలో మానవాళి మనుగడకు ముప్పు పొంచి ఉందన్నారు. బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 'పుతిన్‌లాంటి వెర్రివ్యక్తులు అధ్యక్షులుగా ఉన్నంతకాలం అణుయుద్ధం గురించి ఆందోళన చెందాల్సిందే. అలాంటి వ్యక్తులతో మానవాళి మనుగడకు ప్రమాదం. శుక్రవారం నుంచి రష్యాపై కొత్త ఆంక్షలు విధిస్తాం' అని బైడెన్ తెలిపారు. ఈ సమావేశంలో అమెరికా మాజీఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పైనా విమర్శలు చేశారు. రష్యా ప్రతిపక్ష నాయకుడు నావల్నీ మృతికి, తాను ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలకు ముడిపెడుతూ ట్రంప్ మాట్లాడటాన్ని బైడెన్ తప్పుబట్టారు. పుతిన్‌పై బైడెన్ విమర్శలు చేయడం ఇదే తొలిసారి కాదు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక



చర్య ప్రారంభమైన నాటి నుంచి పుతిన్ విధానాలపై బైడెన్ తీవ్రవిమర్శలు చేస్తూనే ఉన్నారు. పలు సందర్భాల్లో ఆయనను కసాయి, యుద్ధ నేరస్థుడిగా పేర్కొన్నారు. ఇటీవల అనుమానాస్పద రీతిలో జైలులో మృతి చెందిన రష్యా ప్రతిపక్ష నేత నావల్నీ మృతికి పుతిన్ కారణమని ఆరోపించారు. మరోవైపు ట్రంప్ కంటే బైడెన్ ఎంతోమేలని రష్యా అధ్యక్షుడు ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## గుల్‌మార్గ్‌లో మంచు బీభత్సం

### విదేశీయుడు మృతి, పలువురు గల్లంతు!

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రం గుల్‌మార్గ్‌లో మంచు చరియలు విరిగిపడిన ఘటనలో ఓ విదేశీ పర్యాటకుడు మృతి చెందాడు. అతడిని రష్యా జాతీయుడిగా గుర్తించారు. మరికొందరు గల్లంతయినట్లు అధికారులు తెలిపారు. అయిదుగురిని కాపాడి, స్థానిక ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆర్మీ, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైంది. దీనికోసం హెలికాప్టర్లను రంగంలోకి దింపారు.

స్థానికుల తోడు లేకుండానే విదేశీ పర్యాటకులు కొంగ్‌డొరి వాలు ప్రాంతంలో స్కీయింగ్ వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని రోజులుగా కశ్మీర్‌ను మంచు కమ్మేసింది. హిమపాతం కారణంగా ఎత్తైన ప్రాంతాలతో పాటు లోయలు మంచుతో నిండిపోతున్నాయి. దీంతో స్కీయింగ్‌కు పేరుపొందిన గుల్‌మార్గ్‌కు పర్యాటకులు వెల్లువెత్తారు.

# మాల్దీవుల్లోకి చైనా పరిశోధక నౌక!



**మాలె, ఫిబ్రవరి 22:** భారత్‌తో దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ, చైనా పరిశోధక నౌక షియాంగ్ యాంగ్ హాంగ్-03 మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించింది. రాజధాని మాలె తీరంలో ఇది లంగరు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 4,300 టన్నుల బరువున్న ఈ నౌక హిందూ మహాసముద్రం అడుగు భాగంలోని ఉపరితలంపై పరిశోధన చేయనున్నట్లు తెలిసింది. ఫలితంగా ఇక్కడిసముద్ర జలాల్లో జలాంతర్గాముల సంచారానికి అవసరమైన మార్గాలను గుర్తించే అవకాశం బీజింగ్‌కు లభిస్తుందని నావికాదళ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈ నౌక చైనాలోని థర్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందింది. సముద్రగర్భంలోని పరిస్థితులు, ఖనిజాన్వేషణ, ఇతర అంశాలపై పరిశోధనలు జరపడమే దీని ముఖ్య ఉద్దేశం. జనవరిలో చైనాలోని సన్యా నుంచి బయలుదేరిన ఈ పరిశోధక నౌక త్వరలో మాలె తీరంలో నిలిచి ఉండనుంది. ఇది మరికొన్ని రోజుల్లో తమ జలాల్లోకి ప్రవేశించనుందని, అయితే ఇది ఎలాంటి పరిశోధనలు నిర్వహించదని మాల్దీవులు గత నెల ప్రకటించింది. అయినప్పటికీ, ఇప్పటికే శ్రీలంక వెళ్లిన తరహా నౌకలు వారి కార్యకలాపాలను జలాల వరకే పరిమితం చేయకుండా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. అవి మాల్దీవులు, శ్రీలకం మధ్యనున్న జలాల్లో జిగ్‌జాగ్ పద్ధతిలో కదలడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. మాల్దీవులతో దౌత్య ఉద్రిక్తతలవేళ, హిందూ మహాసముద్రంలో చైనా ప్రభావం విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ పరిశోధక నౌక కదలికల్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. దళాలను ఉపసంహరించుకోనుంది.

# వెనిజులాలో బంగారం గని కూలి 23మంది మృతి

**కారాకాస్, ఫిబ్రవరి 22:** సెంట్రల్ వెనిజులాలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ఓపెన్ పిట్ బంగారు గని అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 23 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అంగొస్తురా మునిసిపాలిటీలోఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లాలోకా అనే ప్రాంతంలోని గనిలో గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లా లోకా అనే ప్రాంతానికి గనిలో గోడకూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 23 మంది మృతదేహాలను వెలికి తీశామని, మరో 11 మంది గాయపడినట్లు తెలిసిందని బొలివర్ రాష్ట్ర గవర్నర్ ఎంజెల్ మార్కానో అక్కడి మీడియాకు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై వెనిజులా ప్రెసిడెంట్ నికోలస్ మదురో స్పందించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలాల కింద ఉన్నవారని గుర్తించి, రక్షించాలన్నారు. సివిల్ డిఫెన్స్ బృందాలను ఇప్పటికే పంపామని తెలిపారు. బొలివర్ గవర్నర్ ఎంజెల్ మార్కోనోతో మాట్లాడి, సహాయక చర్యలపై ఆరా తీసినట్లు ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

# సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు



**శ్రీనగర్, ఫిబ్రవరి 22:** జమ్మూకశ్మీర్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు చేపట్టింది. గురువారం ఉదయం ఆయన నివాసంతో పాటు 30 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కశ్మీర్‌లోని కిరు హైడ్రో ప్రాజెక్టుకు సంబంధించిన కేసులో ఈ తనిఖీలు చేపట్టారు. రూ.2,200 కోట్ల విలువైన కిరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ (హెచ్ఇపి) పనుల కేటాయింపులో అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న మాలిక్ అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో ఏప్రిల్ 2022లో మాలిక్ సహా ఐదుగురు అధికారులపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం 100 మంది అధికారులు పలు నగరాల్లో సోదాలు చేపట్టారని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇక బిజెపికి చెందిన సీనియర్ నేత సత్యపాల్ మాలిక్, 2018 ఆగస్టు నుంచి 2019 అక్టోబర్ వరకు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో తన వద్దకు రెండు దస్త్రాలు వచ్చాయని, వాటిపై సంతకం చేస్తే రూ.300 కోట్లు వస్తాయని తన కార్యదర్శులు చెప్పినట్లు గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. కాగా సిబిఐ సోదాలపై సత్యపాల్ మాలిక్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. కొద్ది రోజులుగా తాను అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పటికీ, నా నివాసంపై నిరంకుశ శక్తులు దాడి చేస్తు న్నాయి. ఈ సోదాల ద్వారా నాడ్రైవర్, సహాయ కుడిని వేధిస్తు న్నాయి. ఇలాంటి వాటికి నేను అస్సలు భయ పడను. నేను రైతులకు అండగా నిలుస్తాను. ఇవేమీ నన్నుఅడ్డుకోలేవు' అని వెల్లడించారు. గతంలో ఓ బీమా పథకం ఒప్పందానికి చెందిన అవినీతి కేసులో సిబిఐ, మాలిక్‌ను సాక్షిగా 5 గంటల పాటు విచారించింది. కిరు హైడ్రోఎలక్ట్రికల్ ప్రాజెక్ట్‌లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై చీనాబ్‌వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ చౌదరితో పాటు ఎంఎస్ బాబు, ఎంకే మిట్టల్, అరుణ్ కుమార్‌మిశ్రా, పటేల్ ఇంజినీరింగ్ సంస్థపై కేసు నమోదయింది. 'కొనసాగుతున్న టెండరింగ్ ప్రక్రియను రద్దుచేసినతర్వాత రివర్స్ ఆక్షన్‌తో ఇ-టెండరింగ్ ద్వారా రీ-టెండర్ కోసం చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ 47వ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ, అది అమలు కాలేదు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ప్రభుత్వ పరీక్షలను అధికారులు సమన్వయంతో నిర్వహించండి : మంత్రి బొత్స సూచన



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిఎస్సి, టెట్ పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్సా సత్యనారాయణకు తెలిపారు. తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి గురువారం ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిఎస్సి, టెట్ పరీక్షలకు సుమారు 50 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వీటిని పక్కాగా నిర్వహించేందుకు అధికారులు పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు, సిబ్బందితో సహా ఎవరూ స్మార్ట్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లను అనుమతించడం జరగదన్నారు. పరీక్ష ప్రశ్న పత్రాలు లీక్ కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, ప్రతీ ప్రశ్న పత్రంలో ఒక యూనిట్ కోడ్ ఉంటుందని, ఆ ప్రశ్న పత్రం ఏ అభ్యర్థిది, ఏ సెంటర్ కి చెందిందన్నది కూడా తెలుస్తుందన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ కి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో బెంచ్ లు, ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని, ప్రతీ పరీక్షా కేంద్రంలోనూ వైద్య సిబ్బందితో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలియజేస్తూ, ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణ సంసిద్ధతపై ఇప్పటికే అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని, వీటితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.అబ్రహం, జిల్లా పరీక్షల నిర్వహణ అసిస్టెంట్ కమీషనర్ శ్రీకాంత్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ప్రభాకరరావు, రవాణా శాఖాధికారి శ్రీహరి, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా. మాలతీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :జిల్లాలో వివిధ పరీక్షల నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ తెలిపారు. గురువారం తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి గురువారం ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలు నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎంపిక చేసిన కళాశాలలో, పాఠశాలలో మౌలిక వసతులను ముందుగానే పరిశీలించుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అవసరమైన మందులను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ కు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జనరేటర్ల ఏర్పాట్లను పర్యవేక్షించాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. పరీక్షల సమయంలో రూట్లు వారిగా పరీక్ష సమయానికి ముందు, తర్వాత ఆర్టీసీ బస్సులు నడిపేలా ముందస్తుగా చార్ట్ ప్రిపేర్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో జిరాక్స్ షాపులను మూసి ఉంచడంతోపాటు, ఒకే చోట ఎక్కువ మంది గుమికూడకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు నిర్వహణలో



ఎటువంటి లోటుపాట్లకు తావులేని విధంగా సకాలంలో ఏర్పాటును పూర్తి చేసి పరీక్షల నిర్వహణను విజయవంతంగా పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో మార్చి 18 నుండి మార్చి 30 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు 21,341 మంది రెగ్యులర్ విద్యార్థులు, 6,085 మంది ఫెయిల్ అయిన విద్యార్థులు మొత్తం 27,426 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలకు 35,949 మంది హజరుకానుండగా వీరిలో ప్రథమ సంవత్సరం జనరల్ 16,017 మంది, ఒకేషనల్ 1,789 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ 16,362 మంది , 1,781 మంది ఒకేషనల్ ఉన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి ఇప్పటికే ప్రాక్టికల్, థియరీ పరీక్షలు పూర్తి అయ్యాయని, మార్చి ఒకటి నుండి మార్చి 20 వరకు రెగ్యులర్ పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎఎస్పీ వి.భీమారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇన్స్పెక్షన్ అధికారి కె.చంద్ర శేఖర బాబు, ఇంచార్జి విద్యాశాఖ అసిస్టెంటు కమీషనరు యన్. సత్యనారాయణ, డిఐఇవో ఏ.నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# క్లారిటీ ఇచ్చిన కొత్తపల్లి

- ఉత్తమ రాజకీయ నాయకుడు పవన్
- అందుకే జనసేనలోకి చేరబోతున్న...
- అభిమానుల్లో జోష్
- జనసేన టికెట్ ఖాయమంటూ ప్రచారం



**ప్రభాతవార్త నరసాపురం :** గత కొంతకాలంగా రాజకీయ పార్టీలకు దూరంగా ఉంటూ నియోజకవర్గ ప్రజలను వివిధ కారణాలతో టచ్ చేస్తూ అభిమానుల మధ్య ఏదో ఒక కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తూ ఎన్నికలు దగ్గర పడేసరికి చివరకు కొత్తపల్లి సుబ్బారాయుడు తన రాజకీయ ముందడుగును ప్రకటించారు. ప్రస్తుత తరుణంలో ప్రజల కోసం పరితపిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కమిట్మెంట్తో కృషి చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విధానాలు సిద్ధాంతాలు తనను బాగా ఆకట్టుకున్నాయని అందుకే త్వరలో జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన తన అభిమానులతో కలిసి ఈ ప్రకటన చేశారు. సుబ్బారాయుడు గత కొంతకాలంగా రాజకీయాన్నిశ్శబ్దంలో ఉన్నారు. నరసాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడంలో జగన్ ప్రభుత్వం ఘోరమైన మోసం చేసిందని ఆయన 42 రోజులు పాటు చేరిన ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారు. రకరకాల నిరసనలు తెలిపారు. ఆ తరువాత పరిణామం లో తెలుగుదేశం పార్టీలో చేరదారని విస్తృత ప్రచారం జరిగింది. ఈమధ్య బిజెపిలో చేరుతున్నట్లు ఇందుకు రఘురామ కృష్ణంరాజు లైన్ క్లియర్ చేయబోతున్నట్లు పుకార్లు షికార్లు చేశాయి. అందుకు తగ్గట్టుగా ఆయన కూడా న్యూఢిల్లీ రెండు మూడు సార్లు వెళ్లి వచ్చారు. గత పది సంవత్సరాలుగా అసెంబ్లీకి దూరంగా ఉన్న కొత్తపల్లి ఎట్టి పరిస్థితుల్లోనైనా బి ఫారం దక్కితే సరే సరి లేదా స్వతంత్ర అభ్యర్థిగా తన సీనియారిటీతో జనం మధ్యకు వెళ్లి మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నట్లు బాహాటంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన తనదైన శైలిలో ప్రజారాజ్యం నుండి టచ్ లో ఉన్న నేతలతో కూడా మమేకమయ్యారు. దానదీనా గాలి జనసేన వైపు మళ్ళింది. అయితే ఆ పార్టీలో కూడా ఇక్కడ బెర్త్ అంత ఖాళీగా లేదు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన నాయకర్ నరసాపురం అభ్యర్థిగా ఎప్పటినుంచో బహుళ ప్రచారంలో ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో పవన్ వద్ద ఆయన కను సన్నల్లో ఉండే ఐదు ఆరుగురు వ్యక్తుల్లో నాయకర్ ఒకరు. పార్టీని నమ్మి గత ఎన్నికల్లో బ్యాలెట్ పోరు లో ఆర్థికంగా నష్టపోయిన సామాన్య వ్యక్తిగా పవన్ మనసులో నాయకర్ ఉన్నారు. నాయకర్కు కీలకమైన జనసేన పదవులు రావడానికి కూడా ఇది కొంత కారణం. నాయకర్ తో పాటు జనసేనలో లక్ష్మేశ్వరం గ్రామానికి చెందిన ఆక్వా పారిశ్రామికవేత్త చాగంటి చిన్న పవన్ కు బాగా దగ్గరగా ఉన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి చాగంటి చిన్న కూడా పార్టీ కోసం డబ్బును మంచినీళ్లుగా ఖర్చు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తపల్లి జనసేనలో చేరటం ఆ పార్టీకి బలమే కానీ నాయకత్వ పోరు మాత్రం ఎక్కువగానే ఉంటుంది. ఏది ఏమైనా అసెంబ్లీలోకి అడుగుపెడదామని అవసరమైతే సొంత ఆస్తిపాస్తులు లెక్కచేయకుండా స్వతంత్రుడిగా బరిలోకి దిగేస్థితిలో జనసేన పార్టీలో కొత్తపల్లి చేరుతున్నారు. తెర ముందు తెర వెనుక విషయాలను పరికిస్తే పార్టీ బి ఫారం కొత్తపల్లికా..?. పొత్తుల నేపథ్యంలో పొత్తూరి కొవ్వలి కూడా సిద్ధంగా ఉన్న బరిలో కొత్తపల్లి దూకటం రాజకీయంగా నరసాపురం ఈ ఎన్నికల్లో రసవత్తరంగా మారింది. ఈ సమయంలో కొత్తపల్లి క్లారిటీ ఇవ్వటం అందుకు తగ్గట్టుగా అభిమానులు కూడా బీఫారం మాదే అని చాటడం సరికొత్త రాజకీయాలకు తెర లేచింది. వాతావరణం వేడెక్కి గరం గరం గా మారింది. ఇవెక్కడి రాజకియాలంటూ నిపుణులు జుట్టు పీక్కుంటున్నారు. ఈ తరుణంలో కొత్తపల్లి ఆచి తూచి అడుగు వేస్తున్నారు. ఏం జరుగుతుందో.. ఏది జరగబోతుందో అంతా తికమకగా మారిపోయింది

## రోడ్ల అభివృద్ధికి నిధులు.. చక చక పనులు.. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



ప్రభాతవార్త...నరసాపురం రూరల్ :నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించడంతో నరసాపురం నియోజకవర్గంలో పలు రహదారులు నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయి. గురువారం మండలంలోని చిట్టవరం గ్రామంలో రూ:30, లక్షలతో నిర్మాణ జరుగుచున్న సిమ్మెంటు రహదారి పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో నాణ్యత లోపంతో రోడ్లు నిర్మించడం వల్ల భారీ వర్షాలకు దెబ్బ తినటంతో వాటి పునరుద్ధులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు నిధులను మంజూరు చేయించి నియోజకవర్గం రహదారులన్నీ నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే కొన్ని రహదారులను పూర్తి చేసుకుని ప్రారంభించడం జరిగిందని అన్నారు. మరి కొన్ని రహదారులు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. నిర్మాణాల్లో ఎటువంటి లోపాలు లేకుండా న్యాయతతో చేయటం జరుగుతుందని చెప్పారు. ప్రధాన రహదారులతో పాటు గ్రామాలకు అనుసంధానం మైన రహదారులను త్వరలో పూర్తిచేసుకుని ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, పి ఎ సి సి డైరెక్టర్ చల్లా సత్యనారాయణ, కొల్లా శ్రీనివాస్, పంచాయితీరాజ్ ఏఈ వై వి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల్లో బిజెపిని శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నాం : బిజెపి అధ్యక్షురాలు పురందరేశ్వరి వెల్లడి

### -ఏలూరులో 27 బిజెపి ప్రజాపోరు బహిరంగ సభ : -హాజరుకానున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

ప్రభాతవార్త-ఏలూరు : పొత్తుల విషయం ఎలా ఉన్నా భాజపా కార్యకర్తలు అందరూ ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై వచ్చే ఎన్నికల్లో భాజపాను శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సిద్ధమయ్యారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ఈ నెల 27న ఏలూరులో ప్రజా పోరు పేరుతో నిర్వహించనున్న బహిరంగ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటున్న నేపథ్యంలో సభ నిర్వహించనున్న ఏలూరులోని ఇండోర్ స్టేడియం ప్రాంగణాన్ని గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి తదితరులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పురంధేశ్వరి





మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రజాపోరు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నామని, ఈ యాత్ర ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పబోతున్నామని అన్నారు. కస్టర్ల ద్వారా బూత్ కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ నెల 27న రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఏలూరు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు భాజపా సిద్ధంగానే ఉందని, కేంద్రం పార్టీ ఆదేశాల మేరకు తాము నడుచుకుంటామని అన్నారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే ఏ స్థానానికి పోటీ చేయాలనేది అధిష్టానం నిర్ణయిస్తుందని వారి ఆదేశాల మేరకు పోటీ చేస్తానని అన్నారు. జగన్ మద్యపాన నిషేధం అన్నారని ఎక్కడ అది జరగలేదన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. బిజెపి ప్రజాపోరు యాత్రలో వైసిపి మోసాలను ప్రజల ముందు ఉంచి నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాతాళ భోగేశ్వర స్వామి మహా శివరాత్రి వేడుకలు.



కైకలూరు ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) : కలిదిండి పట్టణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు మార్చి 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించుటకు వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ,గ్రామ ప్రముఖులతో గురువారం మధ్యాహ్నం స్వామివారి ఆలయం వద్ద కలిదిండి తాసిల్దార్ వారి అధ్యక్షతన ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు సారథ్యంలో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది కూడా అధికారులు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి మహోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. చలువ పందిళ్లు, వైద్య శిబిరాలు, శానిటేషన్, త్రాగునీరు వంటివి ఏర్పాటు చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మారుతీ ప్రసన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ,కలిదిండి పీఏసీఎస్ చైర్మన్,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టూరి బుజ్జి, చిట్టూరి శ్రీనివాసరావు,పాము రవికుమార్, మసిముక్కల వెంకటేశ్వరావులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డైల్ యువర్ ఎస్పీ

## - పశ్చిమ లో మొట్టమొదటిసారిగా ప్రారంభం

భీమవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పి డాక్టర్ అజిత వేజెండ్ల ప్రతీ శుక్రవారం "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో లో భాగంగా ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 11.00 నుండి 12:00 వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమము నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ఈ అవకాశాన్ని వినియోగించు కొదలిచిన వారు "9000110289" నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా ఎస్పి కి తెలియజేసి పరిష్కారించుకొగలరని జిల్లా పోలీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.



## అభాగ్యుల అభ్యున్నతికి ముందడుగు వేసిన హీల్

ఆగిరిపల్లి ఫిబ్రవరి 22 ప్రభాత వార్త. : మండల పరిధిలోని తోటపల్లి లో డాక్టర్ కోనేరు సత్య ప్రసాదుచే 1983లో స్థాపించబడిన హీల్ స్వచ్ఛంద సేవా సంస్థ గత 32 సంవత్సరాలుగా సామాజిక సేవను నిబద్ధత పాటిస్తోందని శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన హీల్ క్యాంపస్ సందర్శించి హర్షం వ్యక్తం చేసిన అనంతరం మాట్లాడుతూ వేలాదిమంది అనాథలకు అందులకు దివ్యాంగులకు అండగా నిలిచిన వీలు సంస్థ సేవలు అత్యంత ప్రశంసనీయమన్నారు. అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యము విద్య యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి క్యాంపస్లు ఏర్పాటు చేయడం దేశంలోనే మెరుగైన ప్రదేశం గా మారుతుందని ఆయన అన్నారు. బసవయ్య కోవెలమూడి హిల్ అడ్మినిస్ట్రేటివ్ సెంటర్ ను కోవెలమూడి దుర్గాదేవి ప్రారంభించి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక నేపథ్యంలో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సమాజాన్ని భాగంగా ఇప్పటివరకు 16,000 మంది విద్యార్థులు తీర్చిదిద్దన్నారు. అనంతరం అలేఖ్య హిల్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు సెంటర్ ను వేగే శ్రీనివాసరావు వాణి లు శంకుస్థాపన చేయడం జరిగింది.





అదేవిధంగా క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి సమాజంలో శారీరక శ్రేయస్సు రూపొందించడానికి రూపొందించిన ఆధునిక వీరభద్ర రావు ఎలమంచిలి హిల్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సెన్స్ ను ఎలమంచిలి సుధాకర్ దంపతులు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ ఉపాధ్యక్షుడు జి డి వి ప్రసాద్ రావు కార్యదర్శి తాతి నేని లక్ష్మి కోశాధికారి రామావుతార్ యాదవ్ క్యాంపస్ చైర్మన్ ప్రకాష్ డైరెక్టర్లు బి భాస్కర్ వైఎస్ చౌదరి సిహెచ్ చలపతిరావు రంగ ప్రసాద్ సీఈవో అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూట గడవక...ఆకలి తీరక..!

## చిద్రమైపోతున్న బాల్యం ..!



పెనుమంట్ర, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త: పలక బలపం పట్టాల్సిన చిట్టి చేతులు, పూట గడవక, ఆకలి తీరక కూటికోసం కోటి విద్యలు అన్న చందంగా బాలలు వీధిన పడుతూ భిక్షాటన చేస్తున్న సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే మండలంలోని మార్టేరు సెంటర్ లో కోడేరు రోడ్ కర్రీ పాయింట్ వద్ద ఇద్దరు మహిళలు చిన్న పిల్లవాడు, ఒక బాలుడు భిక్షాటన చేస్తు ప్రభాతవార్త కంటపడ్డారు. గాంధీ వేషం లో ఉన్నా ఈ బాలుడు ఓ వానరంతో బిక్షాటన చేస్తున్నాడు. ఒంటికి రంగు పూసుకోవడం వల్ల, ఒక ప్రక్క భగ్గుమంటున్న ఎండ వేడికి శరీరం అంతా దురదలు వచ్చి ఇబ్బంది పడుతున్నాడు. జగనన్న పాలనలో అన్ని వసతులు కల్పించినా ఇదేమి దారుణమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు పిల్లవాడిని వెంటనే అదుపులోకి తీసుకుని బంగారు భవిష్యత్తుక నాంది వెయ్యాలని కోరుతున్నారు. భిక్షాటన చేస్తున్న ఇద్దరు మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి తగిన ఆధారం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసిహారెడ్డి వర్ధంతి సభ



పెనుమంట్ర, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం మరియు వ్యవసాయ పాలిటెక్నిక్ వారి ఆద్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసిహారెడ్డి వర్ధంతి సభ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఇంచార్జ్ ఎ.డి.ఆర్. డా. టి. శ్రీనివాస్ అధ్యక్షత జరిగింది. మొదటగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు నరసింహా రెడ్డి జీవిత చరిత్ర మరియు వారి పోరాట పటిమ వంటి అనేక విషయాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్ మాట్లాడుతూ, విధ్యార్థులందరూ మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఉత్తమ భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రామభద్రరాజు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని, వాటి సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలూ, ఇతర సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బంది హాజరయ్యారు.

## పోతవరంలో దారి దోపిడీ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : అధికారులమంటూ ఇద్దరు వ్యక్తులను కారులో ఎక్కించుకుని దారి దోపిడీకి పాల్పడిన సంఘటన నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో చోటు చేసుకుంది. దాదాపు రూ.5లక్షలు నగదు, మూడు కిలోల 500 గ్రాముల బంగారంతో ఉడాయించినట్లు సమాచారం. జంగారెడ్డిగూడెం నుంచి కారులో వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. కారులో వస్తున్న ఇరువురు వ్యక్తులకు తాము ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులమంటూ వారిని రాజమహేంద్రవరం వైపు తీసుకెళ్ళారు. తదుపరి వారి వద్ద నుంచి రూ.5లక్షలు నగదు, బంగారం లాక్కుని మధ్యలోనే వదిలేసినట్లు బాధితుడు వాపోయాడు. బాధితుడు పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన బంగారం వ్యాపారి బాలుగా నల్లజర్ల పోలీసులు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## గారపాటి ఎంపీగా గెలిస్తేనే అభివృద్ధి

### - ప్రముఖ జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి




నూజివీడు/ చాట్రాయి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త : కేంద్రంలో మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని ఏలూరు ప్రాంత అభివృద్ధికి గారపాటి చౌదరినీ ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రముఖ జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి అన్నారు. జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం గురువారం నూజివీడు టౌన్ తోపాటు నూజివీడు మండలంలోని దేవరగుంట, గొల్లపల్లి, పల్లెర్లమూడి గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించింది. ప్రధాని మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, 16 సంవత్సరాలగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పలు ప్రశ్నలను అడిగి జవాబు చెప్పిన వారికి బహుమతులను అందజేశారు.జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్, ఇమ్మాన్యుయేల్ పలు కామెడీ స్కిట్లు వేసి అలరించారు. సినీ గాయని గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్య లు పాటలు పడి స్థానికులల్లో ఉత్సాహం నింపాయి. బిజెపి గుర్తు, పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, గారపాటి చౌదరి గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో జబర్దస్త్ కళాకారులతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ జి ఆర్ కె రంగారావు, జిల్లా సెక్రెటరీ వాసు, మండల సెక్రెటరీ అంబటి నాగమల్లేశ్వరరావు, టౌన్ సెక్రెటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించాలి.. ఎంపీపీ .ఉమామహేశ్వరరావు.



ముదినేపల్లి. ఫిబ్రవరి 22( ప్రభాతవార్త). మార్చి 6 నుండి 10 వరకు నిర్వహించనున్న స్వయంభుగా వెలసిన శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వహించాలని కలిదిండి మండల ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు తెలియజేశారు. గురువారం స్థానిక భోగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భోగేశ్వర స్వామి ఆలయానికి జిల్లా నలుమూలల నుంచి ప్రతి ఆట భక్తులు లక్షల సంఖ్యలో విచ్చేస్తారని వారికి ఈ ఆటంకం కలవకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు మరియు ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు కు విజ్ఞప్తి

ప్రభాతవార్త నరసాపురం రూరల్ : శుక్రవారం మండలంలోని 33/11 సబ్‌స్టేషన్స్ కింద పలు గ్రామాల్లో పవర్ కట్ ఉంటుందని అధికారులు తెలిపారు. (సీతారామపురం మరియు తూరుపుతాళ్ళు ) మరమత్తులు నిమిత్తం, నరసాపురం మండలం లో గల గ్రామాలు సీతారాంపురం, రాజుగారితోట, ఎర్రశెట్టి వారి పాలెం, మండవారి పేట , మంగలగుంటపాలెం, కొప్పర్రు, రుస్తుంబాద, లింగబోయినచెర్ల , పసలదీవి ,తూరుపుతాళ్ళు ,పెదమైనవానిలంక ,వేములదీవి, బియ్యపుతిప్ప ,మర్రితిప్ప ,దర్భరేవు గ్రామాలకు ఉదయం 08.00 గంటల నుండి 2.00 గంటల వరకు విద్యుత్ అంతరాయము ఏర్పడును .కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సురేష్ కుమార్ తెలిపారు..

## కేంద్ర నిధులు చెప్పని రాష్ట్రం : బీజేపీ నేతల విమర్శ .

అత్తిలి - ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ):అత్తిలి మండలం అత్తిలి ,పాలి, కే. ఎస్.గట్టు, ఉరదళ్ల పాలెం గ్రామలలో బిజెపి ప్రజాపోరు కార్యక్రమం అత్తిలి మండలం బీజేపీ అధ్యక్షులు బాలం మహేష్ ఆధ్వర్యంలో జరిగింది, జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకట రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఇస్తున్న పథకాలను రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం స్టిక్కర్ వేసి తాము ఇస్తున్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. గ్రామాల లో గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు ,సిసి రోడ్లు, ఉపాధి హామీ పథకం స్కీం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. శిలాఫలకాలపై ఎక్కడ కేంద్ర ప్రభుత్వం పేరుగాని ప్రధానమంత్రి మోడీ పేరుగాని ఫోటో గాని లేదని ఆక్షేపించారు.ఈ విషయాలన్నీ ప్రజలందరూ గ్రహించాలని ఆయన కోరారు,ఈకార్యక్రమంలో తణుకు అసెంబ్లీ ప్రజా పోరు కార్యక్రమ కన్వీనర్ కర్రీ శ్రీధర్ రెడ్డి ,స్టేట్ కౌన్సిల్ నెంబర్ తోట త్రిమూర్తులు , మండల ప్రధాన కార్యదర్శి పెరికల రామాంజనేయులు , మండల ఉపాధ్యక్షుడు ద్వారంపూడి రామ సుబ్బారెడ్డి, పాలి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు మల్లిడి కల్కి రెడ్డి , యువ మోర్చ మండల అధ్యక్షుడు తులసి, అసెంబ్లీ విస్తరక్ సూర్యనారాయణ గారు , కండిబోయిన సుబ్బారావు పాల్గొన్నారు .

## తణుకులో వికసిత భారత్ సంకల్ప యాత్ర .



అత్తిలి - ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ):తణుకు నాలుగవ సచివాలయం పరిధి లో ఉమెన్స్ కాలేజీ హెలిప్యాడ్ వద్ద జరిగిన కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత సంకల్ప యాత్ర ఆర్ ఐ వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు నార్ని తాతాజీ కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను అందరు ఉపయోగించుకోవాలని కోరారు. కేంద్ర జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా కుళాయి, మహిళలకు ఉచితంగా గ్యాస్ కనక్షన్లు ఇతర పథకాలను వివరించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ బిజెపి అధ్యక్షులు పెదమల్లు అవినాష్ కాంత్ , తణుకు టౌన్ ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు , టౌన్ యువ మోర్చ ప్రధాన కార్యదర్శి కె. మణి దీప్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## చింతలపూడి టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా రోషన్‌కుమార్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా సొంగా రోషన్‌కుమార్ ఎట్టకేలకు ఎంపికయ్యారు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించి, సుదీర్ఘ సస్పెన్స్‌కు తెర దించారు. 2019 సాధారణ ఎన్నికల తర్వాత టీడీపీ ఓటమి చెందడంతో నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఎవరిని నియమించకుండా తాత్సారం చేశారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం కావడంతో 2024లో జరగనున్న ఎన్నికలకు ఆశావహుల సంఖ్య పెరగడం, పలువురు టిక్కెట్ రేసులో నిలిచారు. వీరిలో ప్రధానంగా ఆకుమర్తి రామారావు, సొంగా రోషన్‌కుమార్, అనిల్ బొమ్మాజీ పేర్లు రావడంతో ఎవరిని నియమిస్తే పార్టీ విజయం చేకూరుతుంది అనే మీమాంసలో కాలక్షేమం చేశారు. గత రెండేళ్ళుగా నియోజకవర్గంలోని నాలుగు మండలాలైన చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, లింగపాలెం నాయకులు మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, జగ్గవరపు ముత్తారెడ్డి, దాసరి శ్యామ్‌చంద్రశేషు, మండవ లక్ష్మణరావు, గరిమెళ్ల చలపతి, ఎం.మల్లిఖార్జునరావు, గుత్తా ప్రసాద్ తదితరులు పార్టీ పటిష్టానికి విశేషంగా కృషి చేశారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు కోళ్ల నాగేశ్వరరావును నియమించి, పార్టీ కార్యక్రమాలు అమలు చేశారు. 2024 ఎన్నికలు రానున్న సమయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నియమించవలసిన పరిస్థితి టీడీపీలో నెలకొనడంతో బుధవారం సొంగా రోషన్‌కుమార్‌ను ఎంపిక చేసి, ప్రకటించింది. ఎమ్మెల్యే టిక్కెట్ ఆశావహులైన ఆకుమర్తి రామారావు, అనిల్ బొమ్మాజీలతో రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్వయంగా మాట్లాడి, రోషన్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. బుధవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా రోషన్‌కుమార్ నియమించడంతో ఆయన ముందుగా మద్ది దేవాలయంలో స్వామివారిని దర్శించుకుఅన్నరు. అనంతరం జంగారెడ్డిగూడెంలో పార్టీ సీనియర్ నాయకులు కొందరినీ స్వయంగా కలవడం జరిగింది. మాదిగ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థి అయితే చింతలపూడిలో టీడీపీ ఘన విజయం సాధించడంలో సందేహం లేదని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు స్వయంగా ఎంపిక చేశారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. రోషన్‌కుమార్ ఎమ్మెల్యే ఆశావహులైన ఆకుమర్తిని, బొమ్మాజీ అనిల్‌లను జంగారెడ్డిగూడెంలో స్వయంగా కలిసి వారి సహకారం కోరారు. అతి త్వరలోనే మండల, పట్టణ స్థాయిలోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై తన విజయం కోసం సహకరించాలని కోరాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. రోషన్‌కుమార్‌ను నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా నియమించడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

## శృంగవరప్పాడులో అక్రమ మద్యం పట్టివేత

### 162 మద్యం సీసాలు- రూ 33,200 విలువ



స్వాధీన పరుచుకున్న మద్యం సీసాలు విలువ రూ 33,200 వున్నట్లు తెలిపారు.

కైకలూరు ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) మండలంలోని శృంగవరప్పాడు గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీసాలను రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ దాడి చేసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గురువారం కైకలూరు రూరల్ సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై టి రామకృష్ణ కు రాబడిన సమాచారం మేరకు శృంగవరపాడు గ్రామంలో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న భలే వెంకటేష్ నుండి అక్రమంగా నిల్వ ఉంచిన 162 మద్యం సీసాలను స్వాధీనపరచుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ కృష్ణకుమార్ వివరించారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారి 66 రోజులు ఆదాయం రూ 8 లక్షల 5 వేలు



కైకలూరు ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకులను హుండీ తెరిచి లెక్కించగా 66 రోజులకు గాను రూ. 8,05,944 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వి గోపాలరావు తెలిపారు. గురువారం తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఉడిముడి సుబ్బరాజు, బలే నరసింహ రావు, బలే సారంగధర, నేపాల వీరాకుమారి, మద్దాల సుబ్బలక్ష్మి, ఇంటి ఇందిరమ్మ, మరియు పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సమక్షంలో తెరచి లెక్కించినట్లు ఈవో తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, శ్రీ పెద్దింటమ్మ సేవా సమితి పందిరిపల్లిగూడెం వారు పాల్గొన్నారు.

## పాప్ కార్న్ మొక్కజొన్న సాగుపై ఆసక్తి



చాట్రాయి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో పాప్ కార్న్ మొక్కజొన్న సాగు పై రైతులు ఆసక్తి చూపించారు. మామూలు మొక్కజొన్న పంట అధికంగా ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన వంగడాన్ని రైతులు ఎంచుకొని పంట పండిస్తున్నారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించేందుకు రైతులు మక్కువ చూపారు. గతంలో క్రాసింగ్ మొక్కజొన్న దేశవాళీ మొక్కజొన్న పంట మాత్రమే ఈ మండలంలో సాగు చేస్తూ ఉండేవారు. కానీ ఇతర ప్రాంతాల నుండి కొందరు వ్యాపారులు పాప్ కార్న్ మొక్కజొన్న సాగు చేయాలని దీనికి సంబంధించిన పెట్టుబడి ఎకరాకు విత్తనాలతో పాటు 30 వేల వరకు ముందుగానే పైకం ఇచ్చేందుకు ముందుకు రావడంతో ఈ మండలంలో సుమారు 500 ఎకరాల్లో పాప్ కార్న్ మొక్కజొన్న పంటకు శ్రీకారం చుట్టారు. దేశవాళి క్రాసింగ్ మొక్కజొన్న కంటే రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని కొత్తగా ఈ పంటను ఎంచుకున్నామని రైతులు తెలియజేస్తున్నారు. మండలంలో ఆరుగొలను పేట, బూరుగుగూడెం, మర్లపాలెం సోమవరం, పోలవరం తదితర గ్రామాల్లో ఈ పంట సాగు చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ ఏడాది వాతావరణం సరైన రీతిలో అనుకూలించలేదని దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. ఈ పంటను వ్యాపారవేత్తలే బొండులను సైతం కాటా వేసుకుని తీసుకువెళ్తారని గింజలు ఆడించే శ్రమ తక్కువగా ఉంటుందని లాభాలు ఆశించిన రీతిలో ఉంటే రాబోయే రోజుల్లో మరింత మంది సాగు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు రైతులు తెలియజేస్తున్నారు.

## వైసీపీ గద్దె దిగేవరకు విశ్రమించాం : ఆరిమిల్లి



అత్తిలి - ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ):బడుగు బలహీనవర్గాలను అణచివేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా విశ్రమించేది లేదని తణుకు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని , బడుగు బలహీన వర్గాలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని ఆయన అన్నారు. సకల జనుల చైతన్యం కోసం తలపెట్టిన రేపటి కోసం పాదయాత్ర మూడో రోజు అత్తిలి మండలం ఉనికిలి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ పాదయాత్ర ప్రారంభించారు. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ కాలనీలోని వివిధ ప్రాంతాల్లో పరిస్థితుల్ని పరిశీలించారు. ఉనికిలి గ్రామంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నాలుగేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇప్పటిదాకా ఒక ఇటుకను కూడా అక్కడ పెట్టించలేదని విమర్శించారు. 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కాంక్రీట్ డ్రైనేజీ, 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు శిలాఫలకాల్లో ఘనంగా ప్రకటించుకున్నానాలుగేళ్లు దాటిపోతున్నా ఇప్పటిదాకా అంగుళం నిర్మాణం చేపట్టలేదని అన్నారు. గ్రామంలోని వైసీపీ నాయకులు, సహకార సంఘం (సొసైటీ) మాజీ అధ్యక్షులు మల్లిడి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అనేకమంది వైసీపీ నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో చేరారు. సుబ్బారెడ్డికి కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ టీడీపీ లోకి ఆత్మీయ స్వాగతం పలికారు.ఆరవిల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పర్యటించారు. అంగన్వాడి కేంద్రంలోని పరిస్థితుల్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలను ఆయన పలకరించారు. ఎస్సీ కాలనీలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో అండర్ డ్రైనేజీ పేరుతో రోడ్లను తవ్వేశారని రోడ్లను అడ్డగోలుగా తవ్వేయటం తో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని విమర్శించారు .రాబోయే కాలంలో తెలుగుదేశం , జనసేన ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా మంచి చేస్తుందని వివరించారు. చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ నాయకత్వం లో చేపట్టే కార్యక్రమాలను ఆరిమిల్లి తెలియజేశారు. రాష్ట్రమంతా టిడిపి జనసేన అనుకూల పవనాలు వీస్తున్నాయని ఆయన వివరించారు. సాయంత్రం మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాదయాత్ర కంచుమర్రు గ్రామం చేసుకోగానే అనేక చోట్ల మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం ఆరిమిల్లి రాధాకృష్ణ బృందం మంచిలి గ్రామంలో వివిధ ప్రాంతాల్లో కాలినడకన పర్యటించారు. ప్రజల కష్టసుఖాలను దగ్గర నుంచి పరిశీలించారు. రాబోయే కాలంలో ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని రాధాకృష్ణ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు బసవ రామకృష్ణ, అత్తిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, ఇరగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షులు వరి శ్రీను ,ఆల్తి సత్యనారాయణ,పోతినేటి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేడపాటి కృష్ణ కుమారి , చేకూరి శ్రీనివాస్,కోల లక్ష్మీనారాయణ, గూడూరి కొండ, వెలగల ప్రసాద్ రెడ్డి, వెలగల సత్యనారాయణ రెడ్డి, పెనుమచ్చ వెంకట కృష్ణంరాజు, అత్తిలి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తేలి చిట్టిబాబు,మల్లిడి వెంకటసుబ్బారెడ్డి, దొంగ నాగు శ్రీనివాసరావు, సీతారాం శ్రీను, దొవ్వాపు ధనరాజు, కలిగితి దయా నంద మూర్తి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులుపాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడును కలిసిన రోషన్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : విజయవాడ క్యాంపు కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడును చింతలపూడి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ సొంగా రోషన్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

## మార్చి 14 నుంచి పొగాకు కొనుగోళ్ళు ప్రారంభం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఎన్‌ఎల్‌ఎస్ వర్జీనియా పొగాకు పంట పరిధిలోని జంగారెడ్డిగూడెం-1, 2, దేవరపల్లి, కొయ్యలగూడెం, గోపాలపురం పొగాకు వేలం కేంద్రాల్లో మార్చి 14 నుంచి పొగాకు కొనుగోళ్ళు ప్రారంభంకానున్నాయని టుబాకో బోర్డు ప్రాంతీయ మేనేజర్ ఆదిశేషయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం రైతులు, వ్యాపారులతో బోఎర్డు చైర్మన్ సీహెచ్.యశ్వంత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు సమావేశమై కొనుగోలు తేదిని నిర్ణయించినట్లు తెలిపారు. పొగాకు అమ్మకాలకు రైతులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్‌ఎం ఆదిశేషయ్య సూచించారు.

## హర్యానా ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రైతులపై కాల్పులు జరిపిన హర్యానా ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హర్యానాలో రైతులపై పోలీసులు కాల్పులు జరిపి ఒకరి మృతికి, వందలాది మంది రైతులను గాయపర్చిన ఘటనను ఖండిస్తూ గురువారం రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఏవో ఎం.సోమేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన సభకు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు జెవి.రమణరాజు, కేవీ.రమణ, ఎం.జీవరత్నం, తలారి ప్రకాష్, జె.వెంకటేశ్వరరావు, ముప్పిడి శ్రీను తదితరులు మాట్లాడుతూ దేశ ప్రజలకు తిండి పెడుతున్న రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని, దాని ఫలితంగానే గత పది రోజులుగా ఢిల్లీలో రైతు ఉద్యమం జరుగుతుందన్నారు. రైతాంగ సమస్యలన్నీ పరిష్కరించాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా రైతులు, ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. తొలుత ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఎస్.రామ్మోహన్, ఉద్దండం ఏసుబాబు, బి.రాంబాబు, సూర్యకిరణ్, ఈపిచర్ల భూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ స్కూలులో కవలల దినోత్సవం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలులో గురువారం కవలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర& సత్యనారాయణరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సింధూషారెడ్డి, ఉపాధ్యాయులు 14 జంట కవలల పిల్లలు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సరోజారెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏడది తమ పాఠశాలలో ఈ కవలల దినోత్సవాన్ని సంబరంగా జరుపుకుంటామన్నారు. కవలలు అందరూ జంటలుగా ఒకే పోలికతో ఉండి చూపరులను అబ్బురపరిచారు. రకరకాల కార్యక్రమాల్లో పాల్గొని ఆడి, పాడి కేక్ కట్ చేశారు. ఒకే పోలికతో ఉన్న పిల్లలను చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా ఉంటుందని, ఒక్కోసారి చాలా ఇబ్బందులు పడిన పరిస్థితులు ఉన్నాయని సింధూషారెడ్డి తెలిపారు. కవలలకు మిఠాయిలు పంచారు. నవ్వులు, పువ్వులతో కార్యక్రమం ముగిసింది.

## పోల్నాటి సత్యనారాయణ సంతాప సభ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని అక్కంపేట, శ్రీనివాసపురం గ్రామాల అభివృద్ధికి పోల్నాటి సత్యనారాయణ ఎంతో సహకరించారని పలువురు నాయకులు కొనియాడారు. స్వర్గీయ సత్యనారాయణ సంతాప సభ అక్కంపేటలో గురువారం నిర్వహించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, గుర్వాయిగూడెం, తాడువాయి, నాగులగూడెం సర్పంచ్‌లు గుబ్బల సత్యవేణి, సత్యవతి, ప్రసాద్‌రెడ్డి, లక్కవరం సొసైటీ ప్రెసిడెంట్ దల్లి నాగేశ్వరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కోకన్వీనర్ బుడేకుల పాపారావు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నిడదవోలులో కాంగ్రెస్ నేతల గృహనిర్బంధం



నిడదవోలు ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) : నిరుద్యోగుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో పాల్గొనకుండా నిడదవోలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చిన్న మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెగా డీఎస్సీ నిరుద్యోగుల భవిష్యత్తు కోసం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టింది. ఈ కార్యక్రమానికి ఎవరు వెళ్లకుండా ఉండేందుకు పోలీసులు అర్ధరాత్రి సమయంలో ఇంటికి వచ్చి 149 నోటీసు ఇచ్చి గృహ నిర్బంధం చేసినట్లు ఆయన తెలిపారు, వైసీపీ ప్రభుత్వం నిరంకుసత్వంగా వ్యవహరిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఎక్కడకక్కడే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిర్బంధించడం పిరికిపంద చర్య అని అన్నారు. పట్టణ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అగర్వాల్ హీరలాల్, మహమ్మద్ అన్వర్ ఖాన్ తదితరులకు అర్ధరాత్రి సమయంలో నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. రాజకీయ చరిత్రలో ఇంత రాక్షస పాలనను చడాలేదు అన్నారు. ప్రజలు తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారనని అన్నారు.

# బాల్యం నుండి నైతిక విలువలు అలవర్చుకోవాలి



నిడదవోలు ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :బాల్యం నుండే ప్రతి ఒక్కరూ నైతిక విలువలను పాటించడం అలవర్చుకోవాలని అది ఉన్నత స్థితికి ఎదిగేందుకు ఎంతో దోహదపడుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు జిల్లా మానవతా అధ్యక్షులు తాడేపల్లి మోహన్ రావు అన్నారు. మానవతా నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో కోరుమామిడి జడ్పీ హైస్కూల్ లో నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం పై ఆయన ఉపన్యసించారు. నిడదవోలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను నగదు అవార్డులను అందజేశారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు స్టేషనరీ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు కాజా గంగరాజు, కన్వీనర్ ఉన్నమట్ల లీలా లక్ష్మి, సత్య భాస్కరప్రసాద్, వి .లక్ష్మీ భాగ్యవతి, గెడ రామచంద్రరావు, దారపురెడ్డి సూర్యచంద్రరావు, తన్నీడి బోసు, కొప్పుల వెంకటేశ్వరరావు, పి. వెంకటేశ్వరరావు, సుబ్బారాయుడు, నీలం రామారావు, పి .అబ్బులు, కే. సూర్యనారాయణ, హెచ్ ఎం వి లక్ష్మి, కే గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన దేశభక్తుడు అబ్దుల్ కలామ్



భీమవరం టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక స్ఫూర్తినిచ్చిన మహోన్నత దేశభక్తుడు అబ్దుల్ కలామ్ ఆజాద్ చిరస్మరణీయుడని ముస్లిం కమిటీ చైర్మన్ షేక్ రబ్బానీ అన్నారు. వీరమ్మ పార్క్ పక్కన ఆజాద్ విగ్రహం వద్ద ముస్లిం కమిటీ, జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రబ్బానీ మాట్లాడుతూ నవంబర్ 11 ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని ఆయన అన్నారు. జిల్లా సర్వోదయ మండలి కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ఆజాద్ చేసిన విద్యా సంస్కరణలు ఈనాటికీ కొనసాగుతున్నాయని అన్నారు. మున్సిపల్ హైస్కూల్ హెచ్ ఎం షేక్ బాబాజీ సాహెబ్ కాలమ్ జీవిత చరిత్రపై మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం కమిటీ ఉపాధ్యక్షులు షేక్ అన్సారీ, ఖలీల్, ఎస్ జే హుస్సేన్, ఎస్ ఖాన్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా అనంతమైనది .. రామ నాగేశ్వరరావు



భీమవరం టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :తెలుగు భాషా అనంతమైనదని, తెలుగు భాషకు ఒక ప్రాముఖ్యత ఉందని, తెలుగు భాష దినోత్సవాన్ని వారోత్సవాలుగా నిర్వహించడం అభిందనీయమని తెలుగు ఉపాధ్యాయులు రామ నాగేశ్వరరావు అన్నారు. సివి రామన్ స్కూల్లో ప్రపంచ మాతృ బాషా దినోత్సవంలో భాగంగా శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో విద్యార్థులతో పద్య వ్యాసరచన వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని, బాలలకు భావితరాలకు తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తెలుగు భాష ఆదరణ లేకుండా పోతుందని, తెలుగు భాషలో అక్షరాలు ఎక్కువని అన్నారు. అనంతరం 124 మంది విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, 26న ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కలిగొట్ల గోపాలశర్మ, అరసవల్లి సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు ఎం గాయత్రి, కే పార్వతి దేవి, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పాలకోడేరు వాకర్స్ క్లబ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.. ప్రమాణస్వీకారం..



పాలకోడేరు(భీమవరం టౌన్ ) ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లా , పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామం ఎం డీ ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ సాయిబాబా మందిరం వద్ద గురువారం వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 201 డిస్టిక్ గవర్నర్ వై.సత్యనారాయణ పాల్గొని వాకర్స్ క్లబ్ విధివిధానాలు , సేవా కార్యక్రమాలను వివరించి, నూతన కార్యవర్గాన్ని ప్రకటించి ,ప్రమాణ స్వీకారం చేయించారు. పాలకోడేరు వాకర్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులుగా గాదిరాజు కృష్ణంరాజు (బాబు) కార్యదర్శిగా ఐ. కోటేశ్వర రాజు, సహాయ కార్యదర్శిగా ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులుగా కే. కృష్ణంరాజు, డైరెక్టర్స్ గా ఆళ్ల నాగేశ్వరావు, సత్యనారాయణ , జాలీ వాకర్ ఏ . రమణ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో... రీజనల్ కౌన్సిలర్ కే. నరసింహమూర్తి , జిల్లా సెక్రటరీ వి. నాగేంద్ర ప్రసాద్ , గుంటూరి రామరాజు, జి. లక్ష్మణ రాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నడకే ఆరోగ్యం , నడక ద్వారా అనేక సమస్యలకు దూరంగా ఉండవచ్చునని తెలిపారు.. వాకర్ క్లబ్ అసోసియేషన్ పలు సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని సూచించారు ..

# శ్రీ వెంకటేశ్వర స్వామి అన్నదాన భవనానికి దాతల సహకారం అభినందనీయం: మోకా అరుణ్ కుమార్



కాళ్ల ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త) : అన్నదాన భవన నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయమని కాళ్ళకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ అన్నారు. కాళ్ళకూరుకు చెందిన శ్రీ దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వెంకటరామరాజు అన్నదాన భవన నిర్మాణానికి రూ. 1,01,116/-లు విరాళ%శీ% శ్రీ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ కు అందజేశారు. కార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి దాతలు విరాళాల%శీ%దజేయటం అభినందనీయమన్నారు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, బొర్రా పెదబుజ్జి, దండు ప్రణవ మూర్తి రాజు మూర్తి, వేగేశ్న రామకృష్ణంరాజు, వేగేశ్న రంగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రయాణికులకు బహుమతులు



అత్తిలి - ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ):తణుకు బస్ స్టేషన్ ప్రాంగణం లో ఫిబ్రవరి 1 నుండి 16 వ వరకు తణుకు -నర్సాపురం, తణుకు - రాజమండ్రి ( ఉండ్రాజవరం ), తణుకు - భీమవరం ( ఈడూరు ) రూట్ల లో ప్రయాణించిన ప్రయాణికుల టికెట్స్ కు డ్రా నిర్వహించి డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ విజేతలను ప్రకటించారు. ఫిబ్రవరి 1వ తేది డ్రా విజేతలకు షాలేం పెన్ కార్నర్ వారు స్పాన్సర్ చేసిన బహుమతులని డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్, షాలేం పెన్ కార్నర్ యజమాని అమర్నాథ్ అందచేశారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ వెన్నా రమణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ కొత్తలంక శేఖర్,టి ఐ 2 బివికె రావు, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా,గారేజ్ ఇంచార్జి శ్రీనివాస్,జనరల్ ఏ డిసి రామకృష్ణ, ఏ డిసి రమణ, డి ఎం ఈ షేక్ లాల్ ప్రయాణికులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సేవలు అమోఘమైనవి.....



ఉండి. ఫిబ్రవరి22. ప్రభాతవార్త: గ్రామాలలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమైనవని నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహ రాజు అన్నారు. మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామ సచివాలయ కార్యాలయంలో వాలంటీర్లకు వందనం సత్కార వేడుక ఘనంగా జరిగింది. మహాదేవపట్నం చిలుకూరు ఎలువర్రు ఎన్. ఆర్ పి. అగ్రహారం ,వాండ్రం ,పెదపులేరు, చిన్నపులేరు ,కలిసి పూడి, గ్రామాలకు చెందిన వాలంటీర్లకు సేవా మిత్ర సేవారత్న సేవా వజ్రం పురస్కారాలతో నరసింహ రాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి వాలంటీర్లు వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందన్నారు . వాలంటీర్ల ద్వారా ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారునికి చేరుతుందని వెల్లడించారు. వాలంటీర్ల సేవను గుర్తించి ప్రభుత్వం వారిని సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ముదునూరి ప్రసాద్ రాజు, ముదునూరి సోమరాజు, దాసరి వెంకటకృష్ణ ,అంజనీ దేవి, సురావరపు కనకదుర్గ వెంకటాచార్యులు ,పార్వతమ్మ, జీవి టి నాయుడు, కాళీపట్నం పవన్ కుమార్, జడ్పిటిసి రణస్థల కనకదుర్గ మహంకాళి మండల పార్టీ అధ్యక్షులు పి ఆర్ కె ఆంజనేయరాజు పార్టీ సీనియర్ నాయకులు బడుగు బాలాజీ ,రాయి సతీష్, భోగేశ్వర రావు, గుళ్ళపల్లి అచ్చారావు, ఏడిది వెంకటేశ్వరరావు, గుండా బత్తుల సుబ్బారావు, దొరబాబు, అంగర రాంబాబు, నాగేశ్వరరావు ఎర్ర సుబ్బారావు పిన్నమ్మరాజు నాగలక్ష్మి, గో గుల్మండ చిన్న కృష్ణమూర్తి, మునలయ్య ,దానం సాగర్, గుండు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలులో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన -ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు



నిడదవోలు ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో 19 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న నిర్వహించిన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను నియమించడమే కాకుండా అదనపు సౌకర్యాలను కల్పించారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలని మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఇటీవల నిడదవోలులో జరిగిన సభలో ముఖ్యమంత్రి జగనన్నను కోరగా అక్కడికక్కడ ముఖ్యమంత్రి జగనన్న నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారని ఆయన జగనన్నకు ఈ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆసుపత్రి ఈ నియోజకవర్గ పరిసర మండల ప్రజానీకానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సభలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ వైస్ చైర్మన్ లు, కౌన్సిల్ సభ్యులు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, ఎంపీపీలు, హాస్పిటల్ కమిటీ సభ్యులు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

### జగనన్న చేసిన అభివృద్ధి చూసి వైసీపీలో చేరికలు. ఎమ్మెల్యే వాసుబాబు



గణపవరం ప్రభాత్ వార్త ఫిబ్రవరి 22: రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి చేరుతున్నట్లు ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణపవరం మండలం, అప్పన్న పేట గ్రామం నుంచి జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి 20 మంది యువకులు ఎమ్మెల్యే వాసుబాబు సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్కా సూరి బంగారి గ్రామ యువకులు, తదితరు పాల్గొన్నారు.

## రాజీ పడదగిన కేసులన్నీ

### లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చు



నిడదవోలు ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :రాజి పడతగిన కేసులన్నీ లోక్ అదాలత లో రాజీ చేసుకోవచ్చు నని జూనియర్ సివిల్ జడ్జి శ్రీ రామకృష్ణ అన్నారు .నిడదవోలు కోర్టు అవరణ పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మార్చి 9వ తేదీన జరుగ బోవు జాతీయ లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవచ్చునని మరియు మిడియేషన్ , లో కేసుల రాజీ గురించి మరియు లోక్ అదాలత్ లో కేసులు మరియు ఎలా రాజీ చేసుకోవాలి అనే విషయాల పై పాత్రికేయులకు వివరించారు. అన్ని రకాల రాజీ యోగ్యమైన కేసులు కక్షి దారులు వినియోగించు కోవలసినదిగా ఆయన కోరారు.



**శుక్రవారం..సాయంత్రం 29 వ వార్డు లో ఉన్న కాటన్ పార్క్ వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులను పర్యవేక్షించిన నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి వెంకటరమణ జయరాజు గారు. నరసాపురం మున్సిపల్ కమీషనర్ కె . వెంకటేశ్వరరావు మరియు మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు నరసాపురం ప్రభాతవార్త**

## నారాయణపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



నిడమర్రు ప్రభాతవార్త :ఉంగుటూరు మండలం, నారాయణపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు 1.నారాయణపురం-1 నూతనంగా 47.60 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం. 2.నారాయణపురం-2 నూతనంగా 47.60 లక్షలు అంచనా నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం. 3.నారాయణపురం లో గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుంచి 20.00 లక్షలు అంచనా నిర్మించిన సి. సి డ్రైన్లు ప్రారంభోత్సవం చేయటం జరిగింది. వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### ఉంగుటూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు

## సేకూరి ఆశీర్వాదం చేబ్రోలు పోలీస్ స్టేషన్లో వినతిపత్రం



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సేకూరి ఆశీర్వాదం చేబ్రోలు పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు పులివెందులకు.చెందిన. వర్ర రవీందర్ రెడ్డి. సన్నాఫ్ సూర్యనారాయణ రెడ్డి అనే అతను. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎమ్మెస్ రాజు గారిని. అసభ్య పదజాలాలతో దూషించడమే కాక. ఫేస్బుక్ సోషల్ మీడియా వేదికగా చేసుకుని.పోస్టులు పెట్టడం జరుగుతున్నది. ఈ క్రమంలో నిన్నగాక మొన్న కూడా కొన్ని పోస్టులు. పెట్టడం జరిగింది. దళితుడు అనే చులకన భావంతో నోటితో అనరాని మాటలు మా నాయకుడి పై పోస్టులు పెడుతూ ఎమ్మెస్ రాజు గారి రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక. ఏ విధమైన నీచానికి పాల్పడుతున్న వర్ర రవీంద్ర రెడ్డి సన్నాఫ్ సూర్యనారాయణ రెడ్డి అనే అతన్ని అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయవలసిందిగా ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం. తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో.చేబ్రోలు.పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ. కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి. ఉంగుటూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు. నేకూరి ఆశీర్వాదం. దిడ్ల.శ్రీనివాస్. ఉప్పాటి పుల్లారావు. పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆక్కు ప్రెజర్ చికిత్స శిబిరం

.అత్తిలి - ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ):అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆక్యు ప్రెజర్ చికిత్సా శిబిరాన్ని 23 నుండి 28 వరకు ఏర్పాటుచేసినట్లు క్లబ్ అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ తెలిపారు. రాజస్థాన్ కు చెందిన డాక్టర్ తాన్ రాజ్ చౌదరి డాక్టర్ రేవంత్ చౌదరిఅధ్వర్యంలో వైబ్రేషన్ సుజుకి అయస్కాంత చికిత్సా విధానంలో 6 రోజులు శిబిరం నిర్వహిస్తారని తెలిపారు .పలురోగాల కు ఎటువంటి మందులు అవసరం లేకుండా చికిత్స చేస్తారని తెలిపారు. రోగులు యాతం రాంబాబు ను కానీ తనను కాని సంప్రదించాలని సూచించారు.

# వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయం



పోడూరు, ఫిబ్రవరి-22, ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయమని సర్పంచ్ జక్కంశెట్టి శ్రీరాములు అన్నారు. ఆచంట మండలం శేషమ్మ చెరువు గ్రామ సచివాలయంలో సేవా వజ్ర దొంగ ఆషా, సేవా రత్న చిలుకూరి మేఘమాల, సేవా మిత్ర పురస్కారంకు ఎంపికైన వాలంటరీలను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జక్కం శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వాలంటీర్లు బాధ్యత సక్రమంగా నిర్వహిస్తున్నారని అన్నారు. వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అవార్డులను ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. వజ్ర, రత్న అవార్డుల వాలంటీర్లు సాధించుకునేటట్లు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడిశెట్టి కృష్ణవేణీ, వైఎస్సార్ సీపీ నాయకులు జక్కంశెట్టి శివ, కార్యకర్తలు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రామచంద్ర రావు కి మాతృవియోగం...



ఉండి. ఫిబ్రవరి22. ప్రభాత వార్త .:పశ్చిమగోదావరి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు కరిమేరక రామచంద్ర రావు కి మాతృవియోగం జరిగింది. రామచంద్ర మాతృమూర్తి మహంకాళి అమ్మ (93 )గురువారం స్వర్గస్తులైనారు. మహంకాళి అమ్మ గ్రాము లో పలు సేవా కార్యక్రమాలు చేసేవారు. ఆమె మృతి గ్రామస్తులకు తీరని లోటు అని పలువురు వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు వైసీపీ నాయకులు మహంకాళి అమ్మ భౌతిక గాయానికి శ్రద్ధాంజలి కట్టించారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వైయస్సార్ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహారాజు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి సానుభూతి, సంతాపాన్ని, ప్రకటించారు.

# డయల్ యువర్ డిఎమ్ కు విశేష స్పందన .



అత్తిలి - ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ):ఆర్టీసీ ఆధ్వర్యం లో నిర్వహించిన డైల్ యువర్ డి. యం. కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. తణుకు నుండి ఏర్పాటు చేసిన వెన్నెల స్లీపర్ సర్వీస్ చాలా ఉపయోగకరం గా ఉందని ఈ సర్వీస్ రోజు విడిచి రోజు కాకుండా ప్రతి రోజు నడిపేలా చూడాలని, తణుకు నుండి విజయవాడ కు బస్సు లు ఏలూరు లోపలికి వెళ్లడం వలన సరాసరి విజయవాడ వెళ్లే వాళ్లకు ఆలస్యం అవుతుందని, కొన్ని బస్సు లు గతం లో మాదిరి బైపాస్ సర్వీస్ లుగా తప్పేలా చూడాలనికోరారు. విజయవాడ ఎక్స్ప్రెస్ సర్వీస్ లు పెంచాలని కోరారు. సూచనలు, సలహాలు పరిశీలించి పరిష్కరిస్తామని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ వెన్నా రమణ మూర్తి, జనరల్ ఏ డి సి రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మత్స్యసంపద పథకంతో నిరుద్యోగ యువతకు ఉపాధి



నిడమర్రు ప్రభాత వార్త : నిడమర్రు మండలం భువనపల్లి క్యాంపు కార్యాలయంలో మత్స్య సంపద యోజన పథకం నిరుద్యోగ యువతకు ఎంతో మేలు చేస్తుందని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు పేర్కొన్నారు గురువారం శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం,బువ్వనపల్లి లో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన కార్యక్రమంలో భాగంగా యూనిట్ వాల్యూ 22 లక్షల రూపాయలు 60% 4 వీలర్ వ్యాన్ సబ్సిడీతో వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మత్స్యకార యువతకు చేయూత ఇచ్చేందుకు, వీటిని సంబంధిత వర్గాల ఆర్థిక ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్నారు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం తరపున నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం కల్పించే విధంగా చేయూత ఇచ్చేందుకే ఈ వాహనాలను అందచేస్తున్నామన్నారు.. జిల్లాలో మత్స్య సంపద ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. చేపలు రొయ్యలు ఇతర ప్రాంతాల కు తరలించడానికి మేతలు తరలించడానికి సబ్సిడీపై అందించే ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ఈ కార్యక్రమంలో నిడమర్రు సర్పంచ్ పొట్నూరి ఉమామహేశ్వర పోలిశెట్టి రమేష్ అంబటి సంజీవరావు మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు

## గ్రామీణ మహిళల స్వయం ఉపాధికి తపన ఫౌండేషన్ కృషి : గారపాటి రేణుక చౌదరి



కామవరపుకోట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : కుట్టు శిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించవచ్చని గారపాటి రేణుక చౌదరి అన్నారు. కామవరపుకోట, కొత్తూరులలో తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ పొందిన సుమారు 100 మంది మహిళలకు సర్టిఫికెట్లను తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి చౌదరి సతీమణి రేణుక చౌదరీ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రేణుక చౌదరీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే లక్ష్యంతో తపన ఫౌండేషన్ ద్వారా చేపట్టిన పలు సహాయ కార్యక్రమాల్లో కుట్టు శిక్షణ కూడా ఒకటి అన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రతిభతో పాటు నైపుణ్యం, కొత్తదనంతో ముందుకు సాగితే మహిళలకు టైలరింగ్ ద్వారా ఆదాయ మార్గాలు మెండుగా ఉన్నాయన్నారు. తపన ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువు కోసం సహాయం, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించడం కోసం జీవం కోల్పోయిన ఆలయాల పునర్నిర్మాణం, జానపద కళలను ప్రోత్సహించడం కోసం కోలాటం భజన వంటి కార్యక్రమాలు, యువత చెడు మార్గాల వైపు దృష్టి మరల్చకుండా వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేస్తున్నామన్నారు. రానున్న రోజులలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా గారపాటి చౌదరి పోటీలో ఉంటారని అందరూ ఆశీస్సులు అందచేయాలని రేణుక చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో తపన ఫౌండేషన్ సభ్యులు నరకుళ్ళ అషా, గణేష్, లక్ష్మీనారాయణ, టైలరింగ్ శిక్షకురాలు లక్ష్మీ, బిజెపి నాయకులు అంబికా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ములగలంపాడు గ్రామానికి చెందిన చింతలపూడి రంగమ్మ కి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంపీ శ్రీధర్ బాబు.



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 22: బాబు నియోజకవర్గ,లింగపాలెం మండలంములగలంపాడు గ్రామానికి చెందిన చింతలపూడి రంగమ్మకి రూ. 1,20,000 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేసిన ఏలూరు ఎంపీ శ్రీ కోటగిరి శ్రీధర్ , ఏలూరు పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త శ్రీ కారుమూరి సునీల్ కుమార్ , చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కంభం విజయ రాజు సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొఠారి మోహన్ రంగాపురం సొసైటీ చైర్ పర్సన్ రెడ్డిన శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



**నరసాపురం మండలం ఎల్ బి చర్ల గ్రామంలో శ్రీ పార్వతి సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు**

## విద్యార్థులకు చెప్పులు , విద్యా సామాగ్రి పంపిణి

అత్తిలి – ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ): వెంకట్రాయపురం ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు ఈమని సీతాపతిరావు జ్ఞాపకార్థం కుమారుడు రామకృష్ణ , త్రిపురసుందరి దంపతులు చెప్పులు , విద్యాసామాగ్రి ఫాన్సీ వస్తువులు పంపిణి చేసారు. రామకృష్ణ తాను మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం తో కలిసి 28 సంవత్సరాలు పనిచేసిన అనుభవాలను వివరించారు. పారిశ్రామిక వేత్త గమిని రాంబాబు మాట్లాడుతూ కలాం ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చదవాలని కోరారు . ఈమని పద్మావతి , ప్రధానోపాధ్యాయుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ అమ్మాజీ , ప్రశాంతి , లావణ్య దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఉత్సవంలో పాల్గొన్న విడివాడ

అత్తిలి – ఫిబ్రవరి 22( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం ఇరగవరం గ్రామంలో పుంతలో ముసలమ్మ అమ్మవారి 9వ వార్షికోత్సవం సందర్భంగా తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండల అధ్యక్షులు ఆకెటి కాశి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాంసం, కూరగాయలను సరఫర చేసే వ్యక్తిని అరెస్టు చేయాలి



జీలుగుమిల్లి, ఫిబ్రవరి–22, ప్రభాతవార్త: జీలుకుమిల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ కు మాంసం, కూరగాయలను, సరుకులను సరఫరా చేసే వ్యక్తిని అరెస్టు చేయాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ మొడియం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయనతో పాటు పలువురు నాయకులు విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సోమవారం హాస్టల్లో 42 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం వెనుక ఆ కాంట్రాక్టర్ సరఫరా చేసిన మాంసం, కూరగాయని సరుకులు కారణమని అన్నారు. ఐటిడిఎ అధికారుల అవినీతి వల్ల గత 30 సంవత్సరాలుగా ఒకే వ్యక్తి ఈ సరుకులు పంపిణీ చేస్తున్నాడని తెలిపారు. గిరిజన బిడ్డలు అంటే అంత అలుసా అని మొడియం ప్రశ్నించారు. 300 మంది విద్యార్థులు ఉన్న హాస్టల్ లో కేవలం ఇద్దరు సిబ్బందిని నియమించి మిగిలిన వారిని ఏటి డబ్ల్యూ ఓ తన కార్యాలయ అవసరాలకు వాడుకోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. ఈ సంఘటనపై గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ వైస్ చైర్మన్ కురసం దుర్గారావు, తెల్లం రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్ ఎ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కలెక్టర్



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 61 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కాంపిటీషన్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్ (సిఏఎల్ ఏ) విభాగం భవన నిర్మాణ పనులకు గురువారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ రహదారుల శాఖకు సంబంధించి కాంపిటీషన్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్ (సిఏఎల్ ఏ) విభాగం కార్యాలయం నూతన భవనం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణ పనులను జిల్లా గృహ నిర్మాణ శాఖకు అప్పగించారు. భవన నిర్మాణాన్ని నిర్దేశించిన సమయంలోగా నిర్మించాలని, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రవికుమార్, విజిలెన్స్ ఎస్పి కరణం కుమార్, ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్. కె. ఖాజావలి, డిఎస్పి వెంకటేశ్వరరావు ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఎం సివిల్ సప్లైస్ మంజుభార్గవి, గృహ నిర్మాణ శాఖ ఈఈ రమణమూర్తి, డిఈ రామకృష్ణ, కాంట్రాక్టర్ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలకు ఈ-చలానా రద్దు చేయాలని కోరుతూ రిలే దీక్షలు ప్రారంభం



ప్రభాతవార్త–ఏలూరు : ఈ చలానాలను రద్దు చేయాలని, ఆటో మరియు క్యాబ్ వాహనాలపై విధించిన ఈ–చలనాలను రద్దు చేయాలని, స్టాప్ లైన్ సీసీ కెమెరాలను క్రమబద్ధీకరించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. శివాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. పోలి నాయుడు డిమాండ్ చేశారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో అసంబద్ధంగా ఏర్పాటు చేసిన సిగ్నల్స్ మరియు స్టాప్ లైన్ క్రమబద్ధీకరించాలని సీసీ కెమెరాలు నుండి విధించే చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏలూరు నగరంలోని ఆటో, క్యాబ్, ట్రక్ డ్రైవర్లు, అధికారులు చేసిన లోప భూయిష్టమైన సిగ్నల్స్, సీసీ కెమెరాలకు బలైపోతున్నారని విమర్శించారు. తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని, ఇప్పటివరకు ఉన్న ఈ–చలానాలను రద్దు చేయాలని, లేని పక్షంలో ఏలూరు నగర పరిధిలో ఉన్న డ్రైవర్ల అందరిని సమీకరించి మరిన్ని ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. చాలీచాలని ఆదాయాలతో కుటుంబ పోషణ చేసుకుంటున్న చిరు వాహనాల డ్రైవర్లపై ప్రభుత్వ దోపిడీ నిలిపివేయాలని కోరారు. డ్రైవర్లకు ఎటువంటి రక్షణ కల్పించడం లేదని, ప్రమాదాలలో గాయపడిన, మరణించిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా రంగా కార్మికులందరికీ సంక్షేమ చట్టాన్ని చేయాలని, కేరళ, తమిళనాడు తరహాలో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షల శిబిరానికి సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్ వీడి ప్రసాద్, సిఐటియు నాయకులు బి సోమయ్య, బి జగన్నాథం, వి సాయిబాబు, కే విజయలక్ష్మి, రైతు సంఘం నాయకులు కే శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, చేతివృత్తుల దారుల సంఘం జిల్లా నాయకులు మీ ఆదిశేషు, కెవిపిఎస్ నాయకులు ఎం ఇసాక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ జానుబాబు రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రిలే నిరాహార దీక్షల శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లకు మద్దతు తెలియజేశారు. మొదటిరోజు రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ–చలానాల రద్దు కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా ఫిబ్రవరి–22, 23 తేదీలలో రిలే నిరాహార దీక్షలకు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జే. గోపి జిల్లా నాయకులు సిహెచ్ అమర్ కుమార్, బుద్ధ నాగ సూరిబాబు, మెరుగు రాఘవ, సింహాద్రి మాణిక్యాలరావు, బొడ్డు వరప్రసాద్, సందీప్ నాయకత్వం వహించగా వివిధ స్టాండ్ల నుండి వచ్చిన డ్రైవర్లు సంఘీభావాన్ని తెలియజేశారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన





ఏలూరు ప్రభాతవార్త ::జిల్లా పరిశ్రమల కేంద్రం, అధ్వర్యంలో విశాఖ పట్నం ఎం ఎస్ యంఈ డి ఎఫ్ వో డా. కె ఎల్ ఎస్ రెడ్డి సహకారంతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఒకరోజు సెమినార్ కమ్ అవగాహన కార్యక్రమం గురువారం స్థానిక యం పి డి వో కార్యాలయ మీటింగ్ హాల్, లో నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి అర్. విజయ రాజు, డి పి వో టి. శ్రీనివాస్ విశ్వనాథ్, బి సి కార్పొరేషన్ ఇ డి ఎన్ పుష్ప లత, ఎల్ డీ యం డి. నీలాద్రి,విశ్వకర్మ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో 160 మంది హస్తకళాకారులు మరియు హస్తకళాకారులు మరియు అసోసియేషన్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జి యం ఆదిశేషు, డిపివో టి. శ్రీనివాస్ విశ్వనాథ్, ఇతర జిల్లా అధికారులు మరియు యం యస్ ఎం ఈ అధికారులు కళాకారులు లేవనెత్తిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. కార్యక్రమం యొక్క మొత్తం ప్రభావం ఏలూరు జిల్లాలోని హస్తకళాకారులు/ క్రాఫ్ట్ వ్యక్తులకు పూర్తి అవగహన కల్పించేందుకు దోహదపడింది.

## నేటినుండి వీరభద్రుని తిరునాళ్ల ప్రారంభం

కామవరపు కోట, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త.: కామవరపుకోట ఇలవేల్పు శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవములు ఈనెల 23 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగునని ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 23వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి స్వామివారి గండ దీపారాధన కార్యక్రమం ప్రారంభమగునని, అదే రోజు రాత్రి 6 గంటల నుండి శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో అన్నసమారాధన జరుగునని, 24వ తేదీ తెల్లవారుజామున మూడు గంటల నుండి శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగును అని తెలిపారు. శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటల నుండి శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగును తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి స్వామి వారి రథోత్సవ కార్యక్రమం గ్రామ పురవీధుల్లో కన్నుల పండువుగ జరుగును అని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా ప్రతిరోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడిన తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని



కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## మోకాలు నొప్పులకి మాత్రలు ఎక్కువ వాడరాదు. డా.గుణ సూర్య



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 22: మోకాలు నొప్పులకి మాత్రలు ఎక్కువ వాడరాదని ప్రముఖ ఆర్థోపెడిక్ డా. గుణసూర్య అన్నారు మోకాలు మార్పిడి ఆపరేషన్ విజయవంతమైందని త్వరలోనే యూనియన్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభిస్తామని తాడేపల్లిగూడెం ప్రముఖ యూనియన్ హస్పటల్ ఆర్థోపెటిక్ డా. గుణసూర్య అన్నారు. గురువారం గణపవరం కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణపవరం నిడమర్రు మండలాల సర్వసభ్య సమావేశం గణపవరం మండలం సరిపల్లి లయన్స్ క్లబ్ భవనం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి గణపవరం పీఎంపి అసోసియేషన్ అధ్యక్షులు మండా సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుణ సూర్య మాట్లాడుతూ ప్రజలు మంచి వైద్యం అందించాలని యూనియన్ హాస్పిటల్ ఏర్పాటు చేయటం జరిగిందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఎముకల విభాగము, తాడేపల్లిగూడెంలోనే గుండె సంబంధించిన వ్యాధులకు అన్ని రకాల చికిత్సలు లభిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర పి ఎంపి సంఘ గౌరవ సలహాదారు నిడమర్తి జయసూర్య మాట్లాడుతూ గ్రామాల్లో పిఎంపీలు అందిస్తున్న సేవలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని గ్రామాల్లో ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాలు కాపాడుతున్న ప్రాణదాతలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా పి. ఎం. పి సంఘ అధ్యక్షుడు ఏ ఆర్ కె పరమేశ్వర్లు, శివ శ్రీనివాసరావు, నిమ్మల సుబ్బారావు, ఆలీ, మస్తాన్ వలి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీని కలిసిన మేళం

భీమవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :నూతన జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం. గురువారం దుర్గాప్రసాదు మర్యాదపూర్వకంగా కలిశారు. దుర్గాప్రసాదు పూల మొక్కను అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు. వయవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ కు వచ్చిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టరుకు ఆయన వివరించారు. వయోవృద్ధులు సంక్షేమానికి మంచి సేవలు అందిస్తున్నందుకు మేళం. దుర్గా ప్రసాదు ను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ అభినందించారు.



## భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై దాడిని ఖండించిన చింతలపూడి లింగపాలెం భారతీయ జనతా పార్టీ నాయకులు.



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 22: లింగపాలెం మండలం ముడిచెర్లగ్రామంలో రాత్రి జరిగిన దాడిలో తాళ్లూరి రాటాలు ,కుటుంబ సభ్యులు పై దాడిని గుడి స్థలం ఆక్రమించింది కాకుండా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై దాడినితీవ్రం ఖండించిన భారతీయ జనతా పార్టీ లింగపాలెం, చింతలపూడిమండలం నాయకులు చింతలపూడిలో గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్త తాళ్లూరి రాటాలు ని పరామర్శించిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు కుమీకు మేము ఎల్లప్పుడూఅండగా ఉంటాం అని తెలియజేశాం,

## మీడియాపై దాడులు అమానుషం

ప్రభాతవార్త నరసాపురం : మీడియా పై దాడులు అమానుషమని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలో పాత్రికేయ మిత్రులపై, మీడియా కార్యాలయాలపై వైసిపి శ్రేణులు చేస్తున్న దాడిని మాధవనాయుడు ఖండించారు. వైసిపి ప్రభుత్వం ఆరంభం నుండి మీడియా గొంతు నొక్కేందుకు ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ప్రజలకు అన్ని విషయాలను అందించే బాధ్యత



మీడియాకు ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే హక్కు ప్రధాన పాత్ర పాత్రికేయులదేనని అన్నారు. పత్రిక స్వేచ్ఛను హరించేందుకు వైసిపి శ్రేణులు కుట్ర పన్నుతున్నారన్నారు. రాష్ట్రంలో పాత్రికేయ మిత్రులపై, మీడియా కార్యాలయాలపై వైసిపి శ్రేణులు చేస్తున్న దాడిని ఖండిస్తూ ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెంపాటి సత్యనారాయణ రాజు, కొండేటి శ్రీను, చాగంటి సురేష్, చాగంటి నరేంద్ర, కాజ హేమ, మోసుగంటి శేఖర్ బాబు, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు స్టార్టప్స్ కీలకం

ప్రభాతవార్త నరసాపురం :శ్రీ వై. యన్. కళాశాల పి.జి. సెమినార్ హాల్ నందు కొవ్వలి ఫౌండేషన్ మరియు ఇన్నోవేషన్ %d% సంస్థాగత అభివృద్ధి కేంద్రం సంయుక్తంగా ఇంగ్నైటింగ్ స్టార్ట్ అప్స్ మరియు కెరీర్ అడ్వాన్స్మెంట్ అనే అంశం పై అవగాహనా సదస్సుకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వలి ఫౌండేషన్ కోశాధికారి కె. జయలక్ష్మి ముఖ్య అతిదిగా విచ్చేసి మాట్లాడుతూ 'ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంపొందించుకొని స్టార్ట్ అప్స్ ను నెలకొల్పడం ద్వారా ఉద్యోగాలను కల్పించ వచ్చని, దానితో పాటే విద్యార్థిని విద్యార్థులు వారి కాళ్ళ మీద వారు బ్రతక వచ్చని, అ%శీ%తర్జాతీయ సంస్థలలో ఉద్యోగం పొందాలంటే క్రొత్త కోర్సులలో చేరడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవచ్చని, అబివృద్ధి చెందుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని, టాలెంట్ ని మెరుగు పరుచుకుని, కెరియర్ ని అభివృద్ధి చేసుకోవచ్చని' సూచించారు. నేను ఈ కళాశాల విధ్యార్థినే, ఈ రోజు ఇలా మీ ముందు నిలబడగలిగానంటే ఇక్కడే నేను ఎన్నో విషయాలను నేర్చుకుని అభివృద్ధి చెందగలిగానని గర్వంగా చెప్పగలను. మీలో ఎవరైనా ఏదైనా స్టార్టప్ మొదలు పెట్టె ఉద్దేశ్యాముంటే కొవ్వలి ఫౌండేషన్ మీకు సహాయ సహకారాలు అందచేస్తుందని' అన్నారు. ఈ కళాశాల ఇన్నోవేషన్ %d% ఇన్నోవేషన్ %d% సంస్థాగత అభివృద్ధి కేంద్రం నిర్వహించిన 'బిజినెస్ ఐడియా కాంపిటీషన్' లో గోలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రైజ్ లు



అందచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. చింతపల్లి కనకారావు మాట్లాడుతూ, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామమోహన్ నాయుడు సమాజానికి చేసే సేవలను కొనియాడారు. కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బెజవాడ వెంకటరత్నం, ఎం.బి.ఎ డిపార్టుమెంటు హెడ్ డా. ఆర్. పార్ధసారధి, హెచ్.ఆర్.డి. డైరెక్టర్ డా. సి. హెచ్. శ్రీనివాస్, యన్ ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎస్. యకొబ్, డా. అందే వెంకట రమణ, ఎడిషనల్ కంట్రోలర్ జి రంగబాబు, పి. వి. సుబ్బారావు, కె. కల్పన, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, యన్ ఎస్.ఎస్. వాలంటీర్స్ మరియు విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.



# ఐపిఎల్ 2024 షెడ్యూలు వచ్చేసిందోచ్!

## మార్చి 22నుంచి ఏప్రిల్ 7 వరకూ తొలి షెడ్యూలు

### సిఎస్కే వర్సెస్ ఆర్సీబీ తొలి మ్యాచ్ చెన్నైలో...



**న్యూఢిల్లీ:** వేసవిలో క్రికెట్ సందడి ఊపందుకుంటోంది. ఐపిఎల్ 2024 షెడ్యూలు విడుదలయింది. వచ్చేనెల 22నుంచి ఐపిఎల్ టోర్నీ షురూ అవుతోంది. చెన్నై వేదికగా తొలిమ్యాచ్ జరుగుతుంది. ప్రారంభ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరులు తలపడతాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఐపిఎల్ టోర్నీని రెండుదశల్లో నిర్వహిస్తారు. ఈక్రమంలోనే తొలి 15 రోజుల షెడ్యూలును గురువారం విడుదలచేసారు. వచ్చేనెల 22నుంచి ఏప్రిల్ ఏడవ తేదీవరకూ 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. వారాంతాల్లో ఒకేరోజు రెండేసి మ్యాచ్‌లునిర్వహిస్తామని ఐపిఎల్‌ఛైర్మన్ అరుణ్‌ధుమాల్ తెలిపారు. ఢిల్లీ వేదికగాజరిగే మ్యాచ్‌లను వైజాగ్‌లో నిర్వహిస్తారు. తొలిదశలో వైజాగ్‌లో రెండు మ్యాచ్‌లు మార్చి 31, ఏప్రిల్ 3తేదీల్లో జరుగుతాయి. ఢిల్లీలో రైతుల ఆందోళన, సార్వత్రిక ఎన్నికల రద్దీకారణంగా మ్యాచ్‌లు వైజాగ్‌లోనే నిర్వహిస్తారు. వైజాగ్‌లో ఐపిఎల్ 2012నుంచి ఇప్పటివరకూ 13 ఐపిఎల్ మ్యాచ్‌లు జరిగాయి.

| తేదీలు | జట్లపేర్లు | వేదిక |
|---|---|---|
| మార్చి 22 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | చెన్నై |
| మార్చి 23 | పంజాబ్‌కింగ్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | మొహాలి |
| మార్చి 23 | కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | కోల్‌కత్తా |
| మార్చి 24 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | జైపూర్ |
| మార్చి 24 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | అహ్మదాబాద్ |
| మార్చి 25 | రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | బెంగళూరు |
| మార్చి 26 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | చెన్నై |
| మార్చి 27 | సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | హైదరాబాద్ |
| మార్చి 28 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ఢిల్లీకేపిటల్స్ | జైపూర్ |
| మార్చి 30 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | లక్నో |
| మార్చి 31 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | అహ్మదాబాద్ |
| మార్చి 31 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 01 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 02 | రాయల్ ఛాలెంజర్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | బెంగళూరు |
| ఏప్రిల్ 03 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 04 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ | అహ్మదాబాద్ |
| ఏప్రిల్ 05 | హైదరాబాద్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | హైదరాబాద్ |
| ఏప్రిల్ 06 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | జైపూర్ |
| ఏప్రిల్ 07 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 07 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | లక్నో |




# రాంచీ టెస్టు ఇంగ్లండ్‌కు చావోరేవో

## నేటి నాల్గో మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసిన భారత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ చావోరేవో కింద మ్యాచ్‌ను ఎదుర్కోబోతోంది. భారత్ పర్యటనల్లో వరుసగా రెండు ఓటములతో షాక్ తినన ఇంగ్లండ్‌కు శుక్రవారం రాంచీలో జరిగే టెస్టు కీలకంగా మారింది. నాలుగో టెస్టులో గెలుపొంది సిరీస్‌ను సమం చేయాలని స్టోక్స్ సేన భావిస్తోంది. అందుకుని నాలుగో టెస్టుకు ఇద్దరును తప్పించి వారి స్థానంలో బలమైన మరో ఇరువురు ఆటగాళ్లను రప్పించి జట్టును మరింత పటిష్టం చేసింది. ఇందుకు మార్క్‌వుడ్, రెహాన్ అహ్మద్‌లను తప్పించి, ఫామ్‌లో ఉన్న పేసర్ ఓలీరాబిన్సన్, యువ స్పిన్నర్ షోయబ్ బషీర్‌లను తుది జట్టుఒకి తీసుకుంది. తదుపరి తమ జట్టులోని ఆటగాళ్ల పేర్లను ప్రకటించింది. ఇంగ్లండ్ జట్టులో జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీపోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హార్ట్లే, ఓలీ రాబిన్సన్, జేమ్స్ అండర్సన్, షోయబ్ బషీర్‌లు ఉన్నారు. కాగా ఐదు టెస్టుల సిరీస్‌ను విజయంతో ఆరంభించిన ఇంగ్లండ్ అనూహ్యంగా వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. టాపార్డర్, మిడిలార్డర్ వైఫల్యంతో విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టుల్లో దారుణ ఓటమిని ఇంగ్లండ్ జట్టు చవి చూసింది.

సిరీస్‌లో కీలకమైన రాంచీ టెస్టులో గెలుపే ల్యంగా స్టోక్స్ సేన సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ స్టోక్స్ బౌలింగ్ చేసే చాన్స్ లేకపోలేదు. నిరుడు మోకాలి సర్జరీ తర్వాత బ్యాటింగ్‌కే పరిమితమైన అతడు ఈ సిరీస్‌లో తొలిసారి బౌలింగ్ చేయనున్నాడు. మరోవైపు విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టు విజయాలతో జోరుమీదున్న టీమిండియా నాలుగో టెస్టులోనూ విజయంపై కన్నేసింది. రాంచీ వేదికగా జరిగే నాలుగో మ్యాచ్‌లోనే సిరీస్ పట్టేయాలనే లక్ష్యంతో వ్యూహాలు పన్నుతోంది.

అందులో భాగంగానే స్పిన్ పిచ్ సిద్ధం చేసింది. అయితే భారత బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ పిచ్ ఎలా రియాక్ట్ అవుతుందో చెప్పలేనని అన్నాడు. పిచ్ పగుళ్ల ఉనన మాట వాస్తవమేనని, కానీ రాంచీ పిచ్ ఎప్పుడు టర్న్ అవుతుంది, ఎంత మేరకు స్పిన్నర్లకు అనుకూలిస్తుంది అనేది మాత్రం చెప్పలేనని రాథోర్ పేర్కొన్నారు.

## తొలిమ్యాచ్‌లోనే తలపడుతున్న మాజీ కెప్టెన్లు!



**ముంబయి:** ఐపిఎల్ 17వ సీజన్‌లో భాగంగా బిసిసిఐ ప్రకటించిన 21 మ్యాచ్‌ల షెడ్యూలులో తొలిమ్యాచ్‌లోనే ఇరువురు టీమిండియా మాజీ కెప్టెన్లు తలపడుతున్నారు. తొలిమ్యాచ్‌ను చెన్నై వేదికగా సీఎస్కే ఆర్సీబీలు ఆడుతున్నాయి. ఇప్పటికే ఈ మ్యాచ‌్‌ను ఇరుజట్ల అభిమానులు ధోనీ వర్సెస్ కోహ్లి అంటూ మీడియా హంట్ కొనసాగిస్తున్నారు. ఐపిఎల్ విన్నర్ వర్సెస్ రన్నరప్ విధానానికి బిసిసిఐ స్వస్తిచెప్పింది. ఐపిఎల్2022 వరకూ గతసీజన్ ఫైనలిస్టులమధ్య కొత్తసీజన్ ఓపెనింగ్ మ్యాచ్ ఉండేది. 2021లో ఫైనలిస్టులు చెన్నై, కోల్‌కత్తాలమధ్యనే 2022 ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. 2022లో గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్తాన్ రాయల్స్ ఫైనల్స్‌కు చేరాయి. కానీ గత ఏడాది ఆరంభమ్యాచ్‌చెన్నై గుజరాత్ జట్లమధ్య జరిగింది. మరో నెలరోజుల్లోజరిగే 17వ సీజన్‌లోకూడా తొలిమ్యాచ్‌లో చెన్నై, ఆర్సీబీతో తలపడుతోంది. దీనితో విన్నర్ రన్నరప్‌లమధ్య తొలిమ్యాచ్ సాంప్రదాయానికి బిసిసిఐ గుడ్‌బై చెప్పింది. జట్టు మాజీ సారథి, చెన్నై జట్టుకు ఐదు టైటిల్స్ అందించిన దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీకి చివరిసీజన్‌గా భావిస్తున్న ఐపిఎల్ 17లో ఆతడు మార్చి 22న చేపాక్ స్టేడియం వేదికగా ఆర్సీబీతో మ్యాచ్‌లోకి దిగుతున్నాడు. మరోవైపు భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ఋంచి తప్పుకున్న కోహ్లికూడా స్వల్ప విరామం తర్వాతనేరుగా ఐపిఎల్‌బరిలోకి దిగుతున్నాడు. ఇద్దరికీ సోషల్‌మీడియాలో భారీ ఫాలోయింగ్‌ఉంది. ఈ రెండుజట్లమధ్య ఇప్పటివరకూ 30మ్యాచ్‌లు జరిగితే చెన్నై జట్టు 20 మ్యాచ్‌లు, బెంగళూరు పది మాత్రమే నెగ్గింది.



### భారత్ క్రికెట్ బోర్డుకు తప్పుడు సమాచారం

## అయ్యర్ కుట్రలు బయటపెట్టిన ఎన్‌సిఎ నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆడితే దేశానికి లేదంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు అనే విధంగా భారత్ జట్టులోని కీలక ఆటగాళ్లు అందరూ వ్యవహరిస్తున్నారు. ఒక వేళ జట్టులో స్థానం కోల్పోతే ఇంటికెళ్లి విశ్రాంతి తీసుకుంటాం తప్ప దేశవాళీ క్రికెట్ ఆడేది లేదంటూ మొండికేస్తున్నారు. ఈ విషయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) హెచ్చరించినా వాటిని వారు పెడచెవిని పెడుతున్నారు. దీనిపై వత్తిడి తెస్తే దాని నుండి తప్పించుకునేందుకు తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. ఈ విధంగానే అలాంటి పని చేసి భారత యువ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అడ్డగా బుక్కయ్యాడు.

ఇంగ్లడ్‌తో చివరి మూడు టెస్టులకు ప్రకటించిన భారత్ జట్టులో శ్రేయస్ అయ్యార్‌కు చోటు దక్క లేదు. గాయం కారణంగా అతనికి విశ్రాంతినిచ్చారని తొలుత వార్తలు వచ్చినప్పటికీ అది ప్రధాన కారణం కాదని తరువాత తెలిసింది. పరుగులు సాధించడంలో విఫలమవ్వడంతోనే సెలక్టర్లు అతనిపై వేటు వేశారు. అయితే వెన్ను నొప్పి అంటూ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)కి వెళ్లిన అయ్యర్ దాన్ని సాకుగా చుపుతూ రంజీ ట్రోఫీ నుండి వైదొలిగాడు. శుక్రవారం నుండి ముంబై-బరోడా జట్ల మధ్య రంజీ ట్రోఫీ కార్వర్టల్ ఫైనల్స్ జరగనుండగా, అయ్యర్ అందుబాటులో ఉండట్లేదని ముంబై అసోసియేషన్ ప్రకటించింది. ఇక్కడే అయ్యర్ పన్నిన కుట్ర బట్టబయలైంది. ఎన్సీఏ అధికారులు బిసిసిఐకి ఇచ్చిన తాజా నివేదిక అయ్యర్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఉంది. ప్రస్తుతానికి అయ్యర్‌కు గాయమేదీ లేదని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని ఎన్సీఏ అధికారులు బిసిసిఐకు నివేదికను ఇచ్చారు. దీంతో అయ్యర్ మొండి వైఖరిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇక యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కూడా ఇదే దారి అనుసరిస్తున్నాడు. దేశ వాళీ క్రికెట్ ఆడితేనే మానసిక అలసటతో దూరమైన ఇషాన్ కిషన్ తిరిగి భారత్ జట్టులోకి వస్తాడని హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చెప్పినప్పటికీ అతను బరిలోకి దిగ లేదు. దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా తయరయింది.

## తొలిదశలో 4 మ్యాచ్‌లు ఆడుతున్న ఆరెంజ్ ఆర్మీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 17వ సీజన్‌లో మాజీ ఛాంపియన్‌సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తొలిమ్యాచ్‌ను మార్చి 23న ఆడుతుంది. కోల్‌కత్తాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. తొలిమ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ కోల్‌కత్తానైట్‌రైడర్స్‌తో తలపడనుంది. భాగ్యనగరంలోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఎస్సార్‌హెచ్ మొదటి షెడ్యూలులో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మార్చి 27న ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ జట్టు ఐదుసార్లు ఛాంపియన్‌ముంబయి ఇండియన్స్‌ను ఢీకొంటుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 15 రోజుల షెడ్యూలునుప్రకటించిన బిసిసిఐ తొలి దశలో 21 మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. వీటిలోనే హైదరాబాద్ జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడాలి. మార్చి 23న కెకెఆర్‌తో తొలిమ్యాచ్ ఆడే సన్‌రైజర్స్ ఆ తర్వాత ముంబయి ఇండియన్స్‌తో మార్చి 27వ తేదీ, అదేనెల 31వ తేదీ గుజరాత్ జెయంట్స్‌తోను ఆహ్మదాబాద్‌లో ఆడుతుంది. సన్‌రైజర్స్ జట్టులో అబ్దుల్ సమద్, అభిషేక్‌శర్మ, ఎయిరడెన్ మార్క్‌రమ్, మార్కో జాన్సెన్; రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, గ్లెన్‌ఫిలిప్స్, సన్వీర్‌సింగ్; హెన్రిచ్ క్లాసెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ అగర్వాల్, టి నటరాజన్, అన్మోల్‌ప్రీత్‌సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్రసింగ్ యాదవ్; ఉమ్రాన్ మాలిక్, నితీష్‌కుమార్‌రెడ్డి, ఫజల్‌హక్ ఫరూఖీ, షాబాజ్ అహ్మద్, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, పాట్‌కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్‌సింగ్, జతవేద్ సుబ్రహ్మణ్యన్‌లు జట్టులో ఉంటారు.

## 'ఎక్స్' ఖాతాల నిలిపివేతకు కేంద్రం ఆదేశం!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** భారత ప్రభుత్వం కొన్ని నిర్దిష్ట ఖాతాలు, పోస్టులపై చర్యలు తీసుకోవాల్సిందిగా తమకు ఆదేశాలు జారీ చేసిందని ప్రముఖ సామాజిక మాధ్యమ సంస్థ ఎక్స్ బుధవారం వెల్లడించింది. అందుకనుగుణంగా వాటిని నిలిపివేశామని తెలిపింది. అయితే ఇలాంటి చర్యలతో తాము విభేదిస్తున్నామని పేర్కొంది. తమ వేదికపై ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపింది. తమ విధానాలకు అనుగుణంగా భారత ప్రభుత్వ ఆదేశాలను సవాలు చేస్తూ రిట్ అప్పీలు దాఖలు చేసినట్లు ఎక్స్ వెల్లడించింది. ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపింది. అలాగే తమ చర్యల కారణంగా ప్రభావితమైన యూజర్లకు నోటీసులు కూడా అందించామని చెప్పింది. చట్టపరమైన పరిమితుల కారణంగా, ప్రభుత్వ ఆదేశాలను బహిర్గతం చేయలేకపోతున్నామని తెలిపింది. కానీ పారదర్శకత కోసం వాటిని అందరి ముందు ఉంచడం చాలా అవసరమని వ్యాఖ్యానించింది. లేదంటే జవాబుదారీతనం లోపిస్తుందని, ఏకపక్ష నిర్ణయాలకు దారితీస్తుందని భావిస్తున్నట్లు పేర్కొంది.



ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగుతున్న రైతుల ఆందోళనలకు సంబంధించిన దాదాపు 177 ఖాతాలను బ్లాక్ చేయాలని కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ ఎక్స్‌ను ఆదేశించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. అన్నదాతల ఆందోళనతో పంజాబ్-హర్యానా సరిహద్దులోని ఖనౌరి బుధవారం యుద్ధ భూమిని తలపించిన విషయం విదితమే. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం, అన్నదాతలు రాళ్లు రువ్వడం లాంటి ఘటనలతో ఒక్కసారిగా హింస చెలరేగింది. ఈ తరుణంలో ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు ఎక్స్ ప్రకటించడం విశేషం.

## బైజూస్ రవీంద్రన్‌పై ఇడి లుక్ అవుట్ నోటీస్..

**ముంబై, ఫిబ్రవరి 22:** కొన్ని నెలల కిందట ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ విద్యకు వేదికగా నిలిచిన బైజూస్ సంస్థ భవిష్యత్తు అంధకారంలోకి జారుకుంటోంది. దేశీయ స్టార్టప్ కంపెనీ ఆర్థిక పరిస్థితిపై అంతర్జాతీయంగానూ నీలినీడలు అలుముకుంటున్నాయి. శుక్రవారం హై-వోల్టేజ్ ఇన్వెస్టర్ల సమావేశానికి ముందు బైజూ రవీంద్రన్ కళ్లు 'లుక్ అవుట్ నోటీసు', ఎడ్టెక్ కంపెనీ వ్యవస్థాపకుడికి దేశంలో జరిమానా విధించకుండా చూసేందుకు బైజూ రవీంద్రన్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీచేయాలిన ఈడీ పట్టుబట్టింది. బైజూస్ దేశం నుంచి విదేశీ నిధులను తరలించిందని, వాటిని విదేశాల్లో పెట్టుబడులకు పంపినట్లు పేర్కొంది. ఇది ఫెమా-1999 నిబంధనలను ఉల్లంఘనగా పేర్కొంది. భారత ప్రభుత్వానికి ఆదాయాన్ని కోల్పోయేలా చేసిందని ఈడీ ఆరోపించింది. కంపెనీపై ఏప్రిల్ 2023 దాడి తర్వాత 2011-2023 వరకు కంపెనీ సుమారు రూ.28వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పొందినట్లు బైజూస్‌పై ఫెమా సెర్చ్ వెల్లడి చేసినట్లు ఈడీ ప్రకటించింది. ఈ క్రమంలో



కంపెనీ వివిధ దేశాలకు దాదాపు రూ.9,754 కోట్లను తరలించినట్లు కనుగొంది. బైజూ రవీంద్రన్‌కు ఇప్పటికే లుక్ అవుట్ నోటీసు జారీచేయబడింది. బైజూకి చెందిన కొందరు పెట్టుబడిదారులు అతనిని తొలగించాలని డిమాండ్‌చేశారు. దీంతో ఈ శుక్రవారం రవీంద్రన్ హై-వోల్టేజ్ ఇజిఎంని ఎదుర్కోవలసి వచ్చింది. రవీంద్రన్ గత మూడేళ్లగా ఢిల్లీ- దుబాయ్ మధ్య ఎక్కువగా ప్రయాణిస్తున్నట్లు వెల్లడైంది. బైజూ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలుచేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు స్పందించింది. ఎంపిక చేసిన పెట్టుబడిదారులు ఫిబ్రవరి 23న సమావేశమైన ఇజిఎంలో ఆమోదించాలని ప్రతిపాదించిన ఏదైనా తీర్మానం ఈ పిటిషన్‌పై తుది విచారణ, పరిష్కారమయ్యే వరకు చెల్లదని ఉత్తర్వులో పేర్కొంది. అయితే షెడ్యూల్ ప్రకారం ఇజిఎంను కొనసాగించేందుకు కోర్టు అనుమతించింది. ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్-1996లోని సెక్షన్ 9 కింద బైజూ పిటిషన్ దాఖలు చేశారు. చట్టపరంగా బైజూ విషయంలో జరిగిన తప్పులను వారు ఎత్తిచూపారు. ప్రస్తుతం స్టార్టప్ కంపెనీ విదేశీ మారకద్రవ్య ఉల్లంఘన ఆరోపణలను కూడా ఎదుర్కొంటోంది.

## టెల్కోల్లో నంబర్‌వన్ జియో ఆ తర్వాతే ఎయిర్‌టెల్!

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశంలోని అన్ని టెల్కోల కంటే రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, భారతీ ఎయిర్‌టెల్‌లు మాత్రమే ఎక్కువ చందాదారులను రాబట్టుకోగలిగాయి. ముఖేష్ అంబానీ ఆధ్వర్యంలోని జియో 39.94 లక్షల నికర చందాదారులున్నారు. నవంబరులో 34.47 లక్షల మందిని చేర్చుకున్నట్లు ట్రాయ్ ప్రకటించింది. డిసెంబరు నెల గణాంకాలను పరిశీలనచేస్తే తర్వాతస్థాయిలో భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. 18.5 లక్షలతో రెండో కంపెనీగా నిలిచింది. అంతకుముందు నెలకంటే ఎక్కువమందిని చేర్చుకోగలిగింది. అంతకుముందు నెలకంటే కొంత ఎక్కువ మందిని చేర్చుకోగలిగింది. సునీల్‌భారతి మిట్టల్ అధ్వర్యంలోని కంపెనీకి నవంబరులో నికరంగా 17.47 లక్షలమంది చందాదారులు వచ్చిచేరారు. ఇక ఇతరత్రా వొడాఫోన్ ఐడియా 13.68 లక్షలమంది చందాదారులను కోల్పోయింది. అంతకుముందునెలలో కూడా 10.73 లక్షలమంది చందాదారులు ఇతర నెట్‌వర్క్‌లవైపు మళ్లిపోయారు. మొత్తంగా నవంబరు డిసెంబరునెలల్లో మొబైల్ కనెక్షన్లు 35.78శాతం పెరిగాయి. 43.22 లక్షలకు చేరినట్లు ట్రాయ్ ప్రకటించింది. బిఎస్ఎన్ఎల్ పరంగాచూస్తే కొంత మంద




గమనంతో ఉంది. 1.5 లక్షల మంది చందాదారులను నష్టపోయింది. అంతకుముందు నెల కంటే సుమారు 84శాతం మంది తగ్గారు. ఇపుడు కొనసాగుతున్న చందాదారులపరంగా చూస్తే 98.9 శాతంతో ఎయిర్‌టెల్ ముందంజలో ఉంది. జియో క్రియాశీలక చందాదారులు 92.32 శాతానికి తగ్గారు. అంతకుముందు నెలలో 93.87శాతం ఉన్న చందాదారుల సంఖ్య కొంతమేర తగ్గింది. మొబైల్ పోర్టబిలిటీ కోసం డిసెంబరులో 1.24 కోట్లమంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా చూస్తే దేశవ్యాప్తంగా 91.47 కోట్ల మంది మొబైల్ పోర్టబిలిటీకి విజ్ఞప్తులు పంపించినట్లు తేలింది.

## భారత్‌హైవేస్ ఇన్విఐటి రూ.2500 కోట్ల ఐపిఒ

**ముంబై, ఫిబ్రవరి 22:** భారత్ హైవేస్ ఇన్విట్ మౌలికవనరుల ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు గురువారం ఐపిఒను ప్రకటించింది. 2500 కోట్ల మేర నిధులు సమీకరించేందుకు ఐపిఒను ఈ నెల 28 నుంచి జారీచేస్తున్నట్లు ప్రకటించింది. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ ఇన్‌ఫ్రా రంగంలో మరింతగా బలపడుతున్న ఈ సంస్థ మార్చి ఒకటి వరకూ బిడ్ల కొనుగోలుకు గడువు విధించింది. ధరలు 98 నుంచి 100 రూపాయలుగా ఉన్నట్లు భారత్‌హైవేస్ ఇన్విఐటి ప్రకటించింది. ఈ నిధుల సమీకరణతో వచ్చిన మొత్తాన్ని ప్రాజెక్టు ఎస్పీవీలకు రుణపరపతిని అందించి వారి దీర్ఘకాలిక బకాయిలు చెల్లించుకునే వెసులుబాటును కల్పిస్తామని ప్రకటించింది. ఈ సంస్థను ఆస్తులు సంపాదించడం, పర్యవేక్షించడం, విభిన్న మౌలికవనరుల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా హైవే ఇన్విఐటిని ఏర్పాటుచేసింది. ప్రాథమికంగా ఈ పోర్టుఫోలియోలో ఏడు రోడ్డుప్రాజెక్టులున్నాయి. హైబ్రిడ్ యాన్యుయిటీ మోడల్‌లో ఉంటుంది. పంజాబ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 497.292 కిలోమీటర్ల నిడివి గల రోడ్లను ఆధునీకరిస్తోంది. అదనంగా ఈఇన్విఐటి జిఆర్ ఇన్‌ఫ్రాతో ఒప్పందం చేసుకుంది. కొన్ని రోడ్డు ప్రాజెక్టులను ఇన్విఐటికి తొలి బిడ్డర్‌గా ఆఫర్ అందించే హక్కులు పొందింది. కాగాఈ ఐపిఒలో వచ్చే 75శాతం మొత్తం అర్హులైన సంస్థాగత బిడ్డర్లకు కేటాయించారు. 25శాతం ఇతర ఇన్వెస్టర్లు అంటే ఎన్ఐఐలకు కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 150యూనిట్లు దరఖాస్తుచేయాలి. ఆ తర్వాత 150 యూనిట్ల గుణికాల్లో బిడ్లు దాఖలుచేయవచ్చు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాల మధ్య నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 535.15 పాయింట్లు పెరిగి 73,158.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 162.40 పాయింట్లు పెరిగి 22,217.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.84గా ముగిసింది. హెచ్‌సిఎల్‌టెక్, ఐటిసి, మహీంద్రాఅండ్‌మహీంద్రా,




టిసిఎస్, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, విప్రో, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, భారతీఎయిర్‌టెల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## అనంత్-రాధిక ప్రీ వెడ్డింగ్‌కు కార్పొరేట్ సెలబ్రిటీలు..

**ముంబై, ఫిబ్రవరి 22:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ, నీతాఅంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ త్వరలో ఓ ఇంటివారు కాబోతున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్‌ను వివాహమాడనున్నారు. 2022 డిసెంబర్‌లోనే వీరికి నిశ్చితార్థం జరగ్గా, ఈ యేడాది జులైలో వీరు వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఈ పెళ్లి వేడుక కంటే ముందు గుజరాత్‌లోని జామ్‌నగర్ అతిపెద్ద ఈవెంట్‌కు వేదిక రానుంది. దీనికి వివిధ దేశాలకు చెందిన అపర కుబేరులు, వివిధ కంపెనీల సిఇఒలు, పలు దేశాల రాజకీయ ప్రముఖులు రానుండడంతో సందడి వాతావరణం నెలకోనుంది. మార్చి 1-3 తేదీల మధ్య జామ్‌నగర్‌లోని రిలయన్స్ కాంప్లెక్స్‌లో అనంత్-రాధిక ప్రీవెడ్డింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌కు మెటా సిఇఒ మార్క్ జుకర్ బర్గ్, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, అడోబ్ సిఇఒ శంతను నారాయణ్ హాజరుకానున్నారు. వీరితో పాటు బ్లాక్‌రాక్ సిఇఒ ల్యారీ పింక్, బ్లాక్‌స్టోన్ చైర్మన్ స్టీఫెన్ స్క్వార్జ్‌మ్యాన్, డిస్నీ



సిఇఒ బాబ్ ఐగర్, ఇవాంకా ట్రంప్, ఖతార్ ప్రధాని మహ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్‌థాని విచ్చేయనున్నారు. మోర్గాన్ స్టాన్లీ, బ్యాంకు ఆఫ్ అమెరికా, బెర్క్‌షైర్ హాథ్‌వే వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో పాటు కెనడా, స్వీడన్, ఆస్ట్రేలియా, బొలీవియా దేశాల మాజీ ప్రధానులు, భూటాన్ రాజు, రాణి తదితరులు ఈ వేడుకకు హాజరుకానున్నారు.

# వాణిజ్యం

## 10 లక్షల కోట్ల డాలర్లకు భారత్: డబ్ల్యూఇఎఫ్ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** రాబోయేకొన్నేళ్లలో భారత్ 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని 'ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఇఎఫ్)' అధ్యక్షుడు బోర్గే బ్రెండే అంచనా వేశారు. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మూడో స్థానానికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌లో ఉన్న ఆశావహ దృక్పథం ప్రస్తుతానికి ప్రపంచంలో మరెక్కడా కనిపించడం లేదని గురువారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. సమయంవచ్చినప్పుడు భారత ప్రభుత్వ సహకారంతో డబ్ల్యూఇఫ్ ఇండియా సమ్మిట్ ద్వారా తిరిగి దేశానికి రావాలనుకుంటున్నట్లు బ్రెండే తెలిపారు.



యేటా జనవరిలో దావోస్ కేంద్రంగా జరిగే డబ్ల్యూఇఎఫ్ సమావేశానికి ప్రధాని మోడీకి ఎప్పటికీ ఆహ్వానం ఉంటుందని తెలిపారు. భారత్ కొన్నేళ్లపాటు ఏడు శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేశారు. గత కొంతకాలంగా దేశంలో కీలక సంస్కరణలు చోటుచేసుకున్నాయని తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా ఊపందుకున్నాయని పేర్కొన్నారు. తయారీ కార్యకలాపాలు పెద్దఎత్తున జరుగుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు సంప్రదాయ పద్ధతిలో కంటే డిజిటల్ వాణిజ్యమే వేగంగా విస్తరిస్తోందని బ్రెండే తెలిపారు. ఈ తరుణంలో డిజిటల్ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతిని కొనియాడారు. మరోవైపు వచ్చే కొన్నేళ్లలో అంతర్జాతీయ వేదికలపై దౌత్యపరంగా భారత్ తనదైన పాత్ర పోషిస్తుందన్నారు. చాలా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం నుంచి భారత్ దూరంగా ఉండగలిగిందన్నారు. పొరుగు దేశాలతో సవాళ్లు ఎదురైనప్పటికీ, వాటిని సమర్థంగా ఎదుర్కోగలిగిందని తెలిపారు. భారత్ 2027 నాటికి ఐదు లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెఫరీస్ అంచనా వేసింది. తద్వారా జర్మనీ, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపింది. 2030నాటికి పదిలక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులు భారత్‌ను విస్మరించడం సాధ్యమయ్యే పనికాదని అభిప్రాయపడింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.